ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక



# తీవ్ర సంక్షోభంలో విమానయానరంగం

(మొదటిపేజీ తరువాయి )

అటువంటి పెద్ద దుర్ఘటన జరిగినప్పుడు అక్కడకు కూడా వెళ్లి కేంద్రమంత్రి రీల్స్ చేసారన్న అపవాదు కూడా వచ్చింది. దేశవ్యాప్తంగా ఆయనపై జాతీయ మీడియా ఛానెల్స్ లో సైతం విమర్శలు వచ్చాయి. తాజాగా గడిచిన మూడు నాలుగు రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే... దేశ ప్రజలకు, ఇబ్బందులు పడుతున్న విమానయానప్రయాణికులుకు క్షమాపణ చెప్పాల్సిన బాధ్యత విమానయానమంత్రిత్వశాఖ మీద ఉంది.

**జాతీయ స్థాయిలో పరువుతీసిన టీడీపీ అధికార ప్రతినిధులు...**

ఇదంతా ఒక ఎత్తైతే మరోవైపు టీడీపీ అధికార ప్రతినిధులు విమానయానరంగంలో వచ్చిన సంక్షోభాన్ని మా నేత లోకేష్ పర్యవేక్షిస్తున్నారని జాతీయ మీడియాలో మాట్లాడుతున్నారు.

అసలు లోకేష్ కి కేంద్ర పౌరవిమానయానసంస్థకు ఏమి సంబంధం? దేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో ఒక రాష్ట్రకేబినెట్ లో ఆయన మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన దేశంలో ఉన్న పౌరవిమానయానశాఖను పర్యవేక్షిస్తున్నారని ఆ పార్టీ అధికార ప్రతినిధులు జాతీయ మీడియా చర్చల్లో సిగ్గులేకుండా చెబుతున్నారు. దేశంలో దాదాపు 6-7 లక్షల మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలు చేరడానికి విమానాశ్రయాల్లో ఇబ్బంది పడుతున్నారు. కొన్ని చోట్ల అయితే... తండ్రిని కోల్పోయిన బిడ్డ... ఆఖరు చూపులకు వెళ్లడానికి కూడా అవకాశం లేని పరిస్థితుల్లో నిస్సహాయంగా మిగిలిపోయారు. పెళ్లి చేసుకుని కొత్త జంట రిసెప్షన్ కి వెళ్ళడానికి అవకాశం లేకపోవడంతో.. అతిధులందరూ వచ్చినా వీరు మాత్రం వెళ్లడానికి అవకాశం లేక విమానాశ్రయంలోనే ఉండిపోయారు. చివరకు వీడియా కాల్ ద్వారా ఎయిర్ పోర్ట్ నుంచే తమ రిసెప్షన్ కి వచ్చిన వాళ్లను పలకరించాల్సి వచ్చింది. వీసా ఇంటర్వ్యూ కోసం వచ్చిన వాళ్లూ ఎయిర్ పోర్టుల్లో నిలిచిపోయారు. ఫ్లైట్ డ్యూటీ నార్మ్స్ అనే రెగ్యులేషన్స్ తీసుకొచ్చినప్పుడు వాటి వల్ల వచ్చే ఇబ్బందులేంటి, వాటి వల్ల ప్రయాణికులకు ఏ రకమైన ఇబ్బందులు వస్తాయన్నది అంచనా వేయాల్సిన బాధ్యత కేంద్ర పౌరవిమానయానశాఖదే. కమర్షియల్ ఫ్లైట్ మార్కెట్ షేర్ లో 65 శాతం ఉన్న ఇండిగో సంస్థ.. దాదాపు రోజుకూ 2వేల విమానసర్వీసులు ద్వారా 4-5 లక్షల మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చుతుంది. అటువంటిది నిన్న 1000 విమానసర్వీసులు, మొన్న 1000 సర్వీసులు, అంతకముందు రోజు 500 ఫ్లైట్లు రద్దయ్యాయి. ఎఫ్ డీ టీ ఎల్ రెగ్యులేషన్స్ పెట్టినప్పుడు.. పైలెట్ల విశ్రాంతి సమయాన్ని 36 నుంచి 48 గంటలు చేశారు. అంటే గతంలో 4 వేల మంది పైలట్లు ఉంటే...ఈ నిబంధనల ప్రకారం అదనంగా మరో 8 వందల మంది కావాలి. అదనంగా 8వందల మంది పైలట్లు ఉంటే.. రెగ్యులర్ ఆపరేషన్స్ జరుగుతాయి. వారు అందుబాటులో లేకపోతే... ఉన్నటువంటి ఫ్లైట్ ఆపరేషన్స్ నే 25 శాతం తగ్గించుకోవాలి. అంటే 2వేల ఫ్లైట్లు రోజుకు నిర్వహించుకంటే.. అందులో 500 సర్వీసులు రద్దు చేసుకోవాలి. అప్పుడే ఆపరేషన్స్ సక్రమంగా నిర్వహించుకోగలుగుతారు. పైలట్లు సంఖ్య తగినంతగా లేదని తెలిసినా.. ఇవ్వాల్సిన రూట్ పర్మిషన్స్ ముందే ఇచ్చేసి.. ఇవాళ మేం వార్ రూమ్ పెట్టి మానిటరింగ్ చేస్తున్నామని చెప్పడం వలన ఉపయోగం లేదు. దేశ వ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఒక్క విశాఖలోనే 12 విమానసర్వీసులు రద్దయ్యాయి. ఇవాల విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్లాలంటే... రూ.26 నుంచి రూ.30వేలకు టిక్కెట్లు అమ్మతుంటే.. విశాఖ నుంచి ఢిల్లీకి ఒకవైపు జర్నీకే రూ.50వేలు ఛార్జ్ చేస్తున్నారు. ఫ్లైట్ కాస్ట్ రెగ్యులేషన్ లేదు. కేంద్రమంత్రి ఏం చేస్తున్నారో అర్ధం కావడం లేదు.

**రీల్స్ చేయడం మినహా కేంద్రమంత్రి సాధించిందేమిటి..?**

ఢిల్లీ నుంచి శ్రీకాకుళం వెళ్లేటప్పుడు.. మా ప్రభుత్వం నిర్మించిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లి, నెత్తిన ఓ హెల్మెట్ పెట్టుకుని నాలుగు రీల్స్ చేసుకుని వెళ్లడం మినహా.. ఇంతకుమించి పౌరవిమానయానశాఖ మంత్రి సాధించిందేమీ లేదు. జూన్ లో విమాన ప్రమాదం, ఇప్పుడు లక్షలాది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నా... పట్టింపులేదు. ఎప్పటి నుంచో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న విజయవాడ విమానాశ్రయాన్ని మాత్రం ఒక్కసారి కూడా పరిశీలించరు, తనిఖీ కూడా చేయరు. ఆ ఎయిర్ పోర్టు పనులు నత్తనడకన నడుస్తున్నాయి. అవి పూర్తిచేయడం లేదు. రాజధాని అమరావతి.. దానికి సంబంధించిన విజయవాడ ఎయిర్ పోర్టు పనుల మీద పరిశీలన ఉండదు. బోగాపురం ఎయిర్ పోర్టు కర్త, కర్మ, క్రియ వైయస్.జగనే, దాదాపు 2700 ఎకరాల భూమి సేకరించాం. 4-5 గ్రామాలకు పునారావసంలో భాగంగా రూ.500 కోట్లతో నిర్మాణాలు చేపట్టాం, పరిహారం కూడా ఇచ్చాం. జీఎమ్మార్ సంస్థకు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులు తెచ్చిపెట్టాం. ఎయిర్ పోర్ట్ కు అవసరమైన భూమిని అప్పగించాం. డిసెంబరు 3,2023లో శంకుస్థాపన చేసేటప్పటికే అన్ని అనుమతులు తెచ్చాం. రెండున్న, మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పాం. 2024 జూన్ 4 న మా ప్రభుత్వం దిగిపోయేనాటికి 35 శాతం పనులు పూర్తి చేశాం. అది కొనసాగుతుంది. మీరు చూసినా, చూడకపోయినా పనులు ఆగవు. అది మా కమిట్‌మెంట్. కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తికి దాదాపు ముఖ్యమంత్రితో సమానమైన ప్రోటోకాల్ ఉంటుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న చాలా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి,ఆయన కుమారుడు లోకేష్ మాత్రమే ఉంటారు. కేంద్రమంత్రి కింద కూర్చొంటాడు. అంటే ఈయనే కావాలని కూర్చుంటున్నాడా..? లేదంటే మీ విలువ ఇదేనని ఆయన్ను కూర్చొబెడుతున్నారా? అర్ధం కావడం లేదు? చంద్రబాబును, లోకేష్ ని జాకీలు పెట్టి లేపే కార్యక్రమం చేస్తున్నారు. అదేమీ టీవీ5 సాంబశివరావు షో కాదు కదా? దేశంలోని ప్రముఖ నేషనల్ మీడియా ఛానెల్స్ లో మీరు లోకేష్ ని జాకీలెత్తి లేపే కార్యక్రమం చేస్తే.. దేశవ్యాప్తంగా ఏ రకంగా గౌరవిస్తున్నారో చూస్తే అర్ధం అవుతుంది. ఎక్స్, ఫేస్ బుక్, ట్విట్టర్ లో మన బాగోతం బయటపడుతుంది.

**విమానయాన సంస్థల నియంత్రణలో వైఫల్యం...**

ఎఫ్ డీ టీ ఎల్ నిబంధన చాలా ముఖ్యమైనది. కోర్టు ఆదేశాలను ఆధారంగా చేసుకుని ఈ నిబంధన తీసుకొచ్చారు. శీతాకాలంలో మంచు ఎక్కువగా ఉండడం వల్ల ఉత్తరాదిలోనూ ఇతర ప్రాంతాల్లోనూ విమానాలు ఆలస్యం కావడం సహజం. ఈ నిబంధనలు తీసుకొచ్చినప్పుడు సిబ్బందిని పెంచుకోవడమూ, రూట్స్ తగ్గించుకోవడమూ చేయాలి. అలా కాకుండా కేంద్ర మంత్రి ఈ నిబంధనను ఉపసంహరించుకుంటున్నామని చెప్పారు. దేశంలో లక్షలాది మంది ప్రయాణం చేస్తున్న వారి భద్రతను ఫణంగా పెట్టి మీరిచ్చిన నిబంధనలనే పక్కనబెడతారా? 2010లో దుబాయ్ నుంచి మంగుళూరు వచ్చిన ఫ్లైట్ కూలిన ఘటనలో 150 మంది చనిపోయారు. దానికి కేవలం పైలెట్ కు తగిన విశ్రాంతి లేకపోవడమే కారణం. ఆయనకు తగిన విశ్రాంతి లేకపోవడం వల్లే ఆ దుర్ఘటన జరిగింది. అలాంటిది మీరిచ్చిన ఆదేశాలను మీరే వెనక్కి తీసుకుంటారా? ఇండిగోతో మీకున్న లాలాచీ ఏమిటి? ఇవన్నీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో కొన్ని వ్యవస్థలు ఉండడం వల్ల వస్తున్న ఇబ్బందులు. దేశంలో అన్ని విమానయానసంస్థలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నప్పుడు... ప్రభుత్వ ఆధీనంలో ఒక్కటీ లేదు. పౌరవిమానయానశాఖ, డీజీసీఏ తప్ప ఎయిర్ లైన్స్ ఏవీ ప్రభుత్వ ఆధీనంలో లేవు. దాని వలన నియంత్రణ లేకుండా పోయింది. చెన్నై నుంచి ఢిల్లీ వెళ్లాలంటే రూ.70వేలు, బెంగులూరు నుంచి ముంబాయికి రూ.40వేలు, హైదరాబాద్ నుంచి ఢిల్లీ ర.60వేలు టిక్కెట్ ధరలు ఉంటే.. నియంత్రణ ఎక్కడ ఉన్నట్టు? పౌరవిమానయాన మంత్రిత్వశాఖ ఏం చేస్తున్నట్టు? ప్రయాణికుల పరిస్థితి ఏంటి? విమానయానం పేదవాడికి చేరువ చేయాలన్న ఆలోచన ప్రభుత్వాలకి ఉండాలే తప్ప... ఈ రకమైన పరిస్థితులు తీసుకొచ్చి ఒక సంస్థకు కొమ్ముకాస్తే దేశంలో ఇలాంటి పరిస్థితులే ఏర్పడతాయి. ఎయిర్ పోర్టులో తన కుమార్తెకు ఒక సానిటరీ న్యాప్ కిన్ కూడా ఇప్పించుకోలేని స్థితిలో ఓ తండ్రి ఉన్నాడంటే.. పరిస్థితి అర్ధం చేసుకోవచ్చు. ఈ బాధలు ఎవరికి చెప్పుకోవాలి? దయచేసి ఇప్పటికైనా కేంద్రమంత్రి రీల్స్ చేయడం ఆపి, ఎవరో చేసిన పనులను తమ ఖాతాలోవేసుకునే క్రెడిట్ చోరీ ఆపి,చంద్రబాబును, ఆయన కుమారుడిని జాకీలెత్తి లేపే కార్యక్రమానికి స్వస్తి పలికి, దేశ ప్రజల ప్రయోజనాల మీద శ్రద్ద పెట్టాలని కోరుతున్నాను. మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొత్తం 9500 మందిని ఉద్యోగాల నుంచి తొలగించారు. 42 విభాగాలను ప్రైవేటు పరం చేసి.. స్థానిక కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. కేంద్ర మంత్రి గారు ఇలాంటి అంశాల మీద దృష్టిపెట్టాలి. విశాఖకు గర్వకారణమైన స్టీల్ ప్లాంట్ ను కాపాడే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. గత నాలుగైదు రోజులుగా జరుగుతున్న పరిణామాల వల్ల, టీడీపీ ప్రచార పిచ్చి వల్ల తెలుగువారి పరువు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా దేశం పరువు తీసేసిన ఘతన టీడీపీకి, కేంద్రమంత్రికే దక్కుతుంది. సిగ్గులేకుండా టీడీపీ నాయకులు మాట్లాడుతున్నారు. మంచి, చెడు దేనికైనా లోకేష్ పేరు చెప్పడం టీడీపీ నేతలకు అలవాటుగా మారింది. ఇకనైనా ప్రయాణికులు ఇబ్బందిపడకుండా చూడ్డంతో పాటు .. దేశంలో తెలుగువారి పరువు పోకుండా వ్యవహరించాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్ సూచించారు.

**పాత్రికేయుల ప్రశ్నలకు బదులిస్తూ...**

కేంద్రమంత్రి సమర్ధుడా, అసమర్ధుడా అన్నదానిపై దేశ ప్రజలేమనుకుంటున్నారే చూడండి. మా పార్టీ తరపున కూడా సమస్య పరిష్కారంలో విఫలమైన కేంద్రమంత్రి రాజీనామా చేయాలని కోరుతున్నాం.

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న దీపం అనే సంస్థ.. విశాఖ స్టీల్ ప్లాంట్ ను 100 శాతం డిజిన్వెస్ట్ మెంట్ చేయాలన్న ఆలోచనలో మార్పు లేదని చెప్పింది. వేలాది మంది ఉద్యోగులను తొలగించి, 32విభాగాలను ప్రైవేటీకరణ చేసి, ఉద్యోగుల జీతాలు తగ్గించిన తర్వాత.. కేంద్రం ఎటువైపు అడుగులు వేస్తున్నట్టో ఇట్టే అర్ధం అవుతుంది. ఇదే విషయం సీఎం చంద్రబాబును అడిగితే మీడియా మీద కూడా రంకెలు వేస్తున్నారు. అది ఆయన అలవాటు అని అమర్ స్పష్టం చేశారు.

## ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను

# గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం














(మొదటిపేజీ తరువాయి )

నిరూపించిన వ్యక్తి చంద్రబాబు గారు. ఐటీ చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు గారు చెబితే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఆనాటి ప్రతిపక్ష నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు మిమ్మల్నందరినీ అడుగుతున్నా.. కంప్యూటర్ అన్నం పెడుతోందా అని. హైదరాబాద్ కు పెద్దఎత్తున ఐటీ కంపెనీలు తీసుకువస్తే విమర్శించారు. మీరొక్కసారి హైటెక్ సిటీకి వెళితే.. గుర్తుపట్టలేని పరిస్థితి.

**చంద్రబాబునాయుడు గారు దార్శనిక నాయకుడు**

చంద్రబాబు గారు ఐటీని పరిచయం చేసిన తర్వాత ఈ రోజు బెంగళూరుకు హైదరాబాద్ పోటీ ఇస్తోంది. చంద్రబాబు గారి వయసు 75 ఏళ్లు. 20 ఏళ్ల కుర్రాడిలా పరిగెడుతున్నారు. ఆయన స్పీడ్ ను ఇంకా అందుకోలేకపోతున్నా. ఏదో ఒకరోజు ఆయన స్పీడ్ కు దరిదాపుల్లోకి వస్తానని భావిస్తున్నా. గతంలో ఐటీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ. ఆయన ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికే అది ఒక అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా, ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం.. మన నాయకుడు చంద్రబాబునాయుడు గారు. దేశంలో ఏ పార్టీ ప్రకటించని విధంగ కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నాయకులు శాశ్వతం కాదు.. కార్యకర్తలే టీడీపీకి బలం. అధికారంతో సంబంధం లేదు. అన్నగారిని చూసినా, ఆ పసుపు జెండా చూసినా మనకు ఎక్కడలేని ఎమోషన్.

**వై నాట్ 175 అంటే.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు**

కార్యకర్తల త్యాగాలను మనం ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్ లో అండగా నిలబడిన మంజుల రెడ్డికే మీ లోకేష్ అండ. స్థానిక సంస్థల ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. జై తెలుగుదేశం అని అన్నందుకు విజయవాడలో గాంధీ గారు కంటిచూపు పోగొట్టుకున్నారు. 2019 నుంచి 2024 వరకు ఎంతటి విధ్వంస పాలన జరిగిందో మీకు తెలుసు. ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి. టీడీపీ నాయకులను ఇబ్బందులకు గురిచేశారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు. చంద్రబాబు గారు, పవనన్న ఫోటోలు పెట్టి బాక్సింగ్ చేశారు. ప్రజలే వారితో ఫుట్ బాల్ ఆడుకున్నారు. ఏకంగా సిద్ధం సిద్ధం అని బయలుదేరారు. ప్రజలు ఏకంగా ఆ పార్టీని భూస్థాపితం చేశారు.

**ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్ అయ్యింది.. వైసీపీ 11 ఆలౌట్ అయింది**

అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అని అంటారు. కానీ మీరు ఎంఆర్ఐలు. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీరు అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఆంధ్ర రాష్ట్రం వైపు, మీ ఊరివైపు ఉంటుంది. ఊరి ప్రజలకు అండగా నిలవాలని ఎప్పుడూ ఆలోచిస్తారు. చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. సొంత రాష్ట్రంపై ప్రేమ ఉంది కాబట్టే.. ఎన్నికలకు ఆరు నెలలు, ఏడాది ముందు వచ్చి మీరు ఏ పదవీ, డబ్బు ఆశించకుండా మాకు అండగా నిలిచారు. అందుకే ఎప్పుడూ లేనివిధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. 175 సీట్లకు గాను 164 సీట్లు గెలిచి రికార్డ్ లు బద్దలు కొట్టాం. రాబోయే రోజుల్లో రికార్డ్ లు కూడా తిరిగి రాస్తాం. 8 ఉమ్మడి జిల్లాల్లో కూటమి క్లీన్ స్వీప్ చేసింది. ఎవరూ ఊహించని విధంగా మీరు మమ్మల్ని గెలిపించారు. అందుకే కూటమి సూపర్ హిట్ అయ్యింది.. వైసీపీ 11 ఆలౌట్ అయింది.

**స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది**

దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ లు ఉన్నాయి. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్రంలో ప్రధాని మోదీ గారి నాయకత్వం, ఏపీలో చంద్రబాబు గారి నాయకత్వం, మరో వైపు నాకు అన్నసమానమైన పవనన్న నాయకత్వంతో మనం ముందుకు వెళ్తున్నాం. ఈ రోజు స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది. 2019 నుంచి 2024 వరకు మేం ఏపీ నుంచి వచ్చాం అని చెప్పుకునేందుకు సిగ్గుపడే వాళ్లం. ఈ రోజు అన్ని రంగాల్లో ఏపీ స్పీడ్ గా ముందుకు వెళ్తోంది. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపురం జిల్లాను ఆటోమోటివ్ హబ్ గా చేశాం, కర్నూలులో పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం, అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు తీసుకువస్తున్నాం. చిత్తూరు, కడపకు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, నెల్లూరు జిల్లాకు డైవర్సిఫైడ్ మాన్యుఫ్యాక్చరింగ్, సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువచ్చాం. ప్రకాశంను సీబీజీ హబ్ గా తయారుచేస్తున్నాం. కృష్ణా, గుంటూరులో రాజధానితో పాటు క్వాంటమ్ కంప్యూటర్ తీసుకువస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. రిఫైనరీలు, అనేక మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువస్తున్నాం. ఉత్తరాంధ్రకు వచ్చేసరికి ఐటీ, ఫార్మా, మెడికల్ డివైసెస్ మాన్యుఫ్యాక్చరింగ్ తో పాటు ఆర్సెల్లర్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ ను కూటమి ప్రభుత్వం తీసుకువస్తోంది.

**20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు గంగాధర నెల్లూరులో రోడ్డు పక్కన బజ్జీలు విక్రయించే మోహన అనే మహిళను కలిశాను. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని అడిగినప్పుడు.. తన ఇద్దరు పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఆమె చెప్పారు. కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆ రోజే నిర్ణయించుకున్నా. మేం తిరగని దేశాలు లేవు. గత 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షల మందిగి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే మూడు నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

**విడాకులు ఉండవు, మిస్ ఫైర్ లు ఉండవు, క్రాస్ ఫైర్ లు ఉండవు**

ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్, ఒడిశాలో ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల అభివృద్ధి జరిగింది. రాష్ట్రంలో ఐదు కాదు.. పది కాదు.. పదిహేనేళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయం.. కలిసికట్టుగా పనిచేస్తామని పవనన్న పదేపదే చెబుతున్నారు. ఆంధ్రులందరూ గర్వపడే విధంగా ముందుకు వెళ్తాం. విడాకులు ఉండవు, మిస్ ఫైర్ లు ఉండవు, క్రాస్ ఫైర్ లు ఉండవు. ఎన్డీయే కూటమి రాబోయే పదేళ్లు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంది. కలలకు రెక్కలు పేరుతో వచ్చే ఏడాది నుంచి విదేశాల్లో చదువుకునే వారికి అండగా నిలవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఏపీ ఎన్ఆర్టీ మీకు అండగా నిలుబడుతోంది. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్ఆర్టీ మీకు అండగా ఉంటుంది.

**జాబ్ క్రియేటర్స్ గా తయారు కావాలి**

ఇక్కడ ఉన్న అందరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. చదువుకుని మంచి ఉద్యోగాల కోసం ఇంత దూరం వచ్చాం. ఒక్కో కుటుంబానికి దేవుడు ఒక్కో పరీక్ష పెడతాడు. 2019లో నేను మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయాను. కానీ అధైర్యపడలేదు. కసితో పనిచేసి 91వేల మెజార్టీతో విజయం సాధించాను. చిన్న ఎదురుదెబ్బ తగిలిందని బాధపడటం, ఆత్మహత్యలకు పాల్పడటం సరైన మార్గం కాదు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. అద్భుతంగా పెంచారు. వారి గురించి కూడా ఆలోచించాలి. అందుకే అండగా నిలబడతాం. కేవలం జాబ్ సీకర్స్ గా మాత్రమే కాకుండా జాబ్ క్రియేటర్స్ గా మనం తయారుకావాల్సిన అవసరం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కూడా మీకు అండగా నిలబడుతుంది. అమెరికాలో మనకు ఇంత గౌరవం దక్కుతుందంటే.. దానికి కారణం మనకంటే ముందు వచ్చిన వారు. 1960 నుంచి పెద్దఎత్తున తెలుగువారు అమెరికాకు వచ్చారు. అద్భుతంగా రాణించారు. మన గౌరవాన్ని పెంచారు. ఇప్పుడు ఆ బాధ్యత మన భుజస్కంధాలపై ఉంది. ఆ గౌరవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. అందరం కలిసికట్టుగా పనిచేయాలి. ఒకరికొకరు అండగా నిలవాలి. అప్పుడే మనం అనుకున్నది సాధించగలుగుతాం.

**చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదు**

రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్షసాధింపులకు పాల్పడటం లేదు. నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. నా తల్లి బాధ, ఆవేదనను చూసిన వాడిని. మా అమ్మ ఏనాడూ రాజకీయాల్లోకి రాలేదు. వారి నాన్న గారు ముఖ్యమంత్రి, భర్త ముఖ్యమంత్రి. కానీ ఒక్క పోస్టింగ్ కానీ, కాంట్రాక్ట్ లో కానీ ఏనాడూ ఇన్ వాల్వ్ కాలేదు. అలాంటి తల్లిని శాసనసభ సాక్షిగా అవమానిస్తే వదిలిపెట్టే ప్రసక్తే ఉండదు. మీకు ఎలాంటి డౌట్ వద్దు. వారు అవమానించారని మనం అవమానించకూడదు. స్త్రీలను గౌరవించాలని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారు, ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షులు వేమూరు రవికుమార్, ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కోఆర్డినేటర్ కోమటి జయరాం, టెక్సాస్ లోని గార్లాండ్ నగర మేయర్ డైలాన్ హెడ్రిక్, డల్లాస్ టీడీపీ నాయకులతో పాటు పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.

# యువత ఆరోగ్య సంరక్షణ పై దృష్టి సారించాలి

(మొదటిపేజీ తరువాయి )

సంకల్పించిన ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం పరిశుభ్రంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం తెలిపారు. రోజులో ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం కేటాయించాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ... తణుకు రోడ్డు రన్ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఒక నెలరోజుల పాటు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతిరోజు యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నేడు తణుకు రోడ్ రన్ స్ఫూర్తితో ప్రతిరోజు యువత ఫిట్నెస్ కోసం కొంత సమయాన్ని కేటాయించాలన్నారు.తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ... తణుకు రన్నెర్స్ సొసైటీ ఆధ్వర్యంలో 3కె, 5కె, 10కె విభాగాల్లో ఈ రోడ్ రన్ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. తణుకు పట్టణం క్లీనర్, గ్రీనర్, హెల్దీయర్ గా ఉండటంతోపాటు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రెండవసారి నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 2,500 మంది యువత ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు.తణుకు రోడ్డు రన్ కార్యక్రమంలో 3కె రన్ విభాగం రన్నింగ్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో పాల్గొన్నారు. తణుకు రోడ్డు రన్ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు, రోడ్ రన్ నిర్వాహకులు విశ్వతేజ, సాయిదీప్తి, కృష్ణ కిరణ్, వినయ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
సోమవారం 8-12-2025

## సైనిక సంక్షేమ నిధికి విరాళాలు ఇవ్వడం సామాజిక బాధ్యత

### ఏ పి విప్ నందిగామ ఎమ్ ఎల్ ఏ తంగిరాల సౌమ్య





**నందిగామ డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

కాకాని నగర్ కార్యాలయం నందు మాజీ సైనికుల, వారి పిల్లల సంక్షేమానికి ఏర్పాటుచేసిన నిధికి విరాళాలు సేకరించే సదుద్దేశంతో సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ప్రతి ఏటా డిసెంబర్ 7 న నిర్వహిస్తారని .. కుటుంబ సభ్యులకు దూరంగా కఠినమైన వాతావరణ పరిస్థితులు ఎదుర్కొంటూ సరిహద్దులో పహారా కాస్తూ మనందరినీ కంటికి రెప్పలా రక్షిస్తున్న సైనికులకు అందరం ఎంతో రుణపడి ఉన్నామని యుద్ధంలో గాయపడిన, మరణించిన సైనికులకు వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు.ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా విరాళాలు సేకరిస్తున్న సైనికులకు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో విశ్రాంత సైనికులు, వారి పిల్లలు,స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఈనెల12న జాబ్ మేళా



**చీరాల డిసెంబర్ 7 (లక్ష్యం న్యూస్)**

ఈనెల 12న రాష్ట్ర ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ వారు చీరాలలో ఎన్ ఆర్ అండ్ పిఎం ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ జాబ్ మేళా కు సంబంధించిన గోడ పత్రికను, పాంప్లెట్ ను ఎమ్మెల్యే కొండయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జరగబోయే జాబ్ మేళా కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకొని ఉపాధి ఉద్యోగాలను అందుకోవాలన్నారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఇరుముళ్ళు కార్యక్రమంలో పాల్గొన్న విక్కుర్తి





**నాకే లంక డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

నాగాయలంక మండల పరిధిలోని నాలి గ్రామంలో అయ్యప్పస్వామి మాలదారుల ఇరుముళ్ళు కార్యక్రమంలో విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. నాలి గ్రామంలో శ్రీ మణికంఠ శక్తిపీఠం ఆధ్వర్యంలో ఆదివారం ఇరుముళ్ళు కార్యక్రమం అయ్యప్ప స్వామి నామస్మరణల నడుమ ఘనంగా జరిగింది. ఇరుముళ్ళు కార్యక్రమంలో విక్కుర్తి శ్రీనివాస్ పాల్గొని, ఇరుముళ్ళు కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో తిలకించి, అయ్యప్ప స్వామి మాలదారుల ఆశీస్సులు అందుకున్నారు. ఇరుముళ్ల కార్యక్రమానికి హాజరైన విక్కుర్తి శ్రీనివాస్ ను ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు అలాగే అయ్యప్ప స్వామి మాలదారులు ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందించారు. విక్కుర్తి శ్రీనివాస్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా పలువురు స్వామి మాలదారులు ఆకాంక్షించారు. గ్రామ ప్రముఖులు విశ్వనాథపల్లి రాములు, కొప్పనాతి నాంచారయ్య, విశ్వనాథపల్లి బాబురావు, నాయుడు వెంకటేశ్వరరావు, కొక్కిలిగడ్డ భూ శంకరరావు, విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు , విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ,బర్మా శ్రీను,హరి కిరణ్ , నవీన్, పున్నయ్య చౌదరీ లతో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వామి మాలదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆరుద్రోత్సవం " జ్యోతి దర్శనం "



అభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు







**నరసరావుపేట డిసెంబర్ 07 (లక్ష్యం న్యూస్)::**

ప్రతిష్టాత్మక క్షేత్రం కోటప్పకొండలో శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఘనంగా జరుగుతున్న ఆరుద్రోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శిఖరంపై జ్యోతి దర్శనం వీక్షించి, తెల్లవారు జామున స్వామివారికి జరిగిన మహా అభిషేక కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు. కళాకారులు విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. ప్రదర్శనలు ఎమ్మెల్యే ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఆరుద్రోత్సవం అంటే కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, ఇది మానవ జీవితంలో ఆధ్యాత్మిక జాగృతికి, శివతత్త్వ బోధకు ప్రతీక. మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున శివుడు నటరాజ స్వరూపుడిగా ఆనంద తాండవం చేసిన పవిత్ర దినం ఇది. ఈ రోజున స్వామివారికి అభిషేకం చేస్తే వెయ్యి కార్తీక మాసాలు అభిషేకం చేసినంత ఫలితం కలుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి క్షేత్రం త్రేతాయుగం నుంచి ప్రసిద్ధి చెందిన మహా పుణ్యక్షేత్రం. ఇక్కడి శిఖరంపై ఆరుద్ర నక్షత్రం రోజున కనిపించే జ్యోతి దర్శనం అపూర్వమైన దైవానుగ్రహాన్ని సూచిస్తుంది. లక్షలాది భక్తులు ఈ జ్యోతిని దర్శించుకుని ధన్యులవుతారు. ఈ రోజున స్వామివారికి చేసే అభిషేకం, రుద్ర పారాయణం మన జీవితంలోని అన్ని దోషాలను పరిహరించి, ఆరోగ్యం, ఐశ్వర్యం, మోక్షం ప్రసాదిస్తాయి. జ్యోతి దర్శనం చేసుకుని, స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో భాగ్యంగా భావిస్తున్నాను. నరసరావుపేట నియోజకవర్గ ప్రజల తరపున స్వామివారిని ప్రార్థిస్తున్నాను – అందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని, మన ప్రాంతంలో సమృద్ధి, శాంతి నెలకొనాలని కోరుకుంటున్నాను." ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం







**నరసరావుపేట డిసెంబర్ 07 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో సత్తెనపల్లి రోడ్డులో వేంచేసియున్న శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానమునందు 60 రోజుల అన్నదాన కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 850 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నదానానికి సహకరించిన దాతలు, దేవస్థానం చైర్మన్ ప్రవళిక సత్యం, కార్యదర్శి గంధం వెంకట సూర్యనారాయణ, కోశాధికారి మైలవరపు ధనుంజయ, చేగు వెంకటేశ్వరరావు, బత్తుల మురళి, వీరయ్య, ఈరోజు అన్నదానానికి సహకరించిన దాతలు పాల్గొన్నారు. ప్రతిరోజు జరిగే అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరినారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది









- క్రిస్టియన్ పాలెం, శివ సంజీవ కాలనీలలో పారిశుద్ధ్యం పూర్తిగా అధ్వానం
- క్రిస్మస్ పండగ దగ్గరకు వస్తున్నా ఎస్సీ,ఎస్టీ కాలనీల లో పారిశుద్ధ్యాన్ని పూర్తిస్థాయిలో మరిచిన నరసరావుపేట మున్సిపల్ అధికారులు
- పట్టణ పారిశుద్ధ వైఫల్యం పై కూటమి ప్రభుత్వంపై మరియు స్థానిక ఎమ్మెల్యే అరవింద్ బాబు పై విరుచుకుపడిన పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**నరసరావుపేట డిసెంబర్ 07(లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట పట్టణంలో ఈరోజు నిర్వహించిన గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక ఐదో వార్డు క్రిస్టియన్ పాలెం ,శివ సంజీవ కాలనీలో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరసరావుపేట పట్టణంలోని క్రిస్టియన్ పాలెం శివ సంజీవ కాలనీలలో పారిశుధ్య పరంగా ఎంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయంటే ఇక్కడ కాలువలు శు భ్రం చేసి దాదాపు 6 నెలల నుంచి సంవత్సరకాలం అవుతుందనీ, ఇక్కడ ప్రజలు చెబుతున్నారు. కాలువలు క్లీన్ చేసే పరిస్థితి ఎక్కడా కనబడటం లేదు, రోడ్డు మీదకు మురుగునీరు వచ్చి రోడ్లు పాచి పట్టి దోమలు విపరీతంగానే పెరిగిపోయి ఉన్నాయి. పాములు యదేచ్ఛగా సంచరిస్తున్నాయి. క్రిస్టమస్ పండగ దగ్గరకు వచ్చింది ఇక్కడ అంతా క్రిస్టియన్స్ నివసించే ప్రాంతం 90 నుంచి 100% వరకు క్రిస్టియన్స్ నివసిస్తున్నారు. ఇక్కడ దాదాపు నాలుగు చర్చిలు ఉన్నాయి .కనీసం చర్చికి పోయే ప్రదేశం లో పండగ ముందు కూడా ఎక్కడా కూడా శుభ్రం చేయడం లేదు. మెయిన్ రోడ్లు ఉడవటం తప్ప ఎక్కడ వార్డులలో శుభ్రం చేసే పరిస్థితి లేదు. కాలువలు తీసే పరిస్థితి లేదు, ఇక్కడ వార్డు ప్రారంభంలోనే డంపు పెట్టారు. కానీ చెత్త తీసుకెళ్లడం లేదు. ఇక్కడ చెత్త డబ్బు ఎత్తివే యక దారుణమైన పరిస్థితి నెలకొని ఉంది. ఈ వార్డులో పారిశుద్ధం గురించి ఎమ్మెల్యే గారికి ఎన్ని సార్లు చెప్పినా ఆయన చెవుల్లోశంఖం ఊదినట్లే ఉంది తప్ప ఎక్కడ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికీ ఆరు నెలల నుంచి చెబుతున్నాం కనీసం ఇప్పటికీ లైట్లు బాగు చేయలేదు ట్రాఫిక్ సిగ్నల్స్ బాగు చేయమని చెప్తున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. వార్డులలో పరిస్థితి దారుణంగా ఉంది. క్రిస్మస్ పండగ ఉన్నందున తక్షణమే ఐదవ వార్డు క్రిస్టియన్ పాలెం ,శివ సంజీవ కాలనీలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తాగునీటి పైప్లైన్లు కూడా కాలువల్లో ఉన్నాయి . ఆ కాలువలో మురుగునీరు ప్రవహిస్తా ఉంది. ఏమాత్రం చిన్న లీకేజీ మురుగునీరు పైప్ లైన్ లోకి ప్రవేశించిప్రజలకు డయేరియా లాంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కాబట్టి వెంటనే వీటన్నిటిని కూడా కాలువ లేని చోటికి పైపులు మార్చాలి. ఇక్కడ ఒక పెద్ద డ్రైన్ ఉందని ఈ డ్రైన్ నిండా చెత్త పేరుకొని పోయిందని ఈ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని తక్షణమే శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కూటమి ప్రభుత్వం ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న వాళ్ళకి ఎవరికీ ఇంతవరకు కలిగి వందనం డబ్బులు వేయలేదు .అలాగే ఫీజు రియంబర్స్మెంట్ 7100 కోట్లు పెండింగ్ ఉంది . ఈ సంవత్సరం ఈ రెండు సంవత్సరాలుగాని ఒక్క ఇన్స్టాల్మెంట్ ఇచ్చారు 7 ఇన్స్టాల్మెంట్లు ఇంతవరకు ఇవ్వలేదు .ఇంటర్మీడియట్ విద్యార్థులకు, ఇంజనీరింగ్ చదువుకునే వాళ్ళకి ,వృత్తి విద్యార్థులు చదివి 7000 కోట్లు పెండింగ్ పెట్టారు. మరి నెలనెలా వేలకోట్లు అప్పులు చేస్తున్నారు ఇప్పటివరకు రెండు లక్షల 58 వేల కోట్ల అప్పు చేశారు. ఈ డబ్బంతా ఏం చేస్తున్నారు ఎవరికి ఇస్తావున్నారు. ఒక పథకం ఇవ్వలేదు. ఈ డబ్బులు అన్ని ఏం చేస్తున్నారు ? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలందరికీ ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం కావట్లేదు. ఈ అప్పు చేసిన డబ్బంతా ఏం చేస్తున్నారో తెలియక ప్రజలు అయోమయంలో ఉన్నారు . ఇక్కడ శివ సంజీవయ్య కాలనీలో అల్లూరి బాలయ్య అనే 80 సంవత్సరాల వ్యక్తి ఈ కాలువలను శుభ్రం చేయడం లేదనీ చెప్పి తన ఇంటి ముందున్న కాల్వలో దిగి తనే ఆ మట్టి తీసి శుభ్రం చేసుకుంటున్నాడు ఇది ఈ నరసరావుపేట మున్సిపాలిటీ యొక్క పరిస్థితి ఈ దౌర్భాగ్య పరిస్థితి. ఇది చాలా బాధాకరమైన దృశ్యం . 80 సంవత్సరాల వ్యక్తి కాలువ శుభ్రం చేసుకోవడం చాలా బాధాకరమైన విషయం. ఎప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇలాంటివి జరగకుండా ఏరియాలో తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించాలి. ఇక్కడ అంగన్వాడి స్కూల్ పక్కన తినేసిన అన్నం, మిగిలిపోయిన అన్నం కాలువలో బాటిల్స్ ,చెప్పులు స్కూల్ చుట్టూ ఉన్న కాలువ దౌర్భాగ్య పరిస్థితిలో ఉంది. ఆ కాలువ శుభ్రం చేసి సుమారు ఆరు నెలలు అయి ఉండొచ్చు, అంగన్వాడి స్కూల్ అంటే సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాల పిల్లలు నివసించే ప్రాంతం. కనీసం ఈ పసిపిల్లలు ఉండే ప్రాంతమైన శుభ్రం చేసే కార్యక్రమం చేయండి . తక్షణమే పారిశుద్ధ్యం పై స్పెషల్డ్రైవ్ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజధాని లో కంపకొడటానికి 40 కోట్లు , నీళ్లు తోడటానికి 100 కోట్లు 200 కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం రాజధాని అమరావతిలో కంపకొట్టడం తప్పితే రాజధాని నిర్మాణం ఏమైనా చేస్తున్నారా? మాట్లాడితే హెలికాప్టర్లో , చార్టెడ్ ఫ్లైట్లో చంద్రబాబు ఆయన కొడుకు లోకేష్ తిరుగుతుంటారు. అమెరికా ,ఆస్ట్రేలియాలలో విదేశీ పర్యటనలు చేస్తుంటారు. రొంపిచర్ల మండలంలో మీ పార్టీ నాయకుల వీడియో రిలీజ్ చేశారు, కొత్త కంపెనీలు తేవడం కాదు ముందు క్షేత్రస్థాయిలో పరిస్థితి చక్కదిద్దండి అని, నరసరావుపేట ఏరియా హాస్పిటల్ లో దారుణంగా ఒక మహిళ శరీరంలో సర్జికల్ బ్లేడు వదిలేసి డాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే ,ఎమ్మెల్యే గారు చిన్న పొరపాటు అని అంటున్నారు ఆ బ్లేడు గుచ్చుకొని లోపలికి వెళ్లి పది రోజులు ఉంటే ఆ బాధ ఏందో మనకు తెలుస్తుందని ,ఆ మహిళ పడ్డ బాధ ఎవరికి చెప్పాలి, ఇది చిన్న పొరపాటున ఎలా సమర్థించుకుంటున్నారు మీరు నేను కూడా డాక్టర్ని ఇది పూర్తిగా నిర్లక్ష్యం, దీన్ని ఎవరు సమర్ధించకూడదు, మన తప్పు లేకుండా జరిగిన విషమైతే మనం కాదనం కానీ ఇది పూర్తిగా నిర్లక్ష్యం, న ఆపరేషన్ జరిగే సమయంలో బాధపడుతున్న మహిళలు కొట్టడం , తొడలో నొప్పి ఉందని చెబితే కనీసం దానిమీద దృష్టి పెట్టి చూడలేని నిర్లక్ష్యం క్షమించడానిది. నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఆ డాక్టర్ పై చర్యలు తీసుకున్నారు సంతోషం, ఇలాంటివి మళ్లీ రెండోసారి రిపీట్ కాకుండా చూడాలి ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరకు వచ్చిన పేద వాళ్ళ దగ్గర 2000 నుంచి 3000 రూపాయలు డబ్బులు ఎలా తీసుకుంటారు, దీనిమీద ఎమ్మెల్యే ఎందుకు స్పందించట్లేదు, మీరు దీని మీద ఎందుకు మాట్లాడటం లేదు, వార్డులో కాలువలు శుభ్రం చేయమని ఎవరికి చెప్పాలి, ఐదవ వార్డులో మా బాధలు ఎవరికి చెప్పు చెప్పుకోవాలో అర్థం కావటం లేదని అక్కడి స్థానిక ప్రజలు వాపోయారని , మున్సిపాలిటీకి వెళ్లి చెప్పాలంటే ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితి నెలకొందని, తక్షణమే పారిశుద్ధ్య సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపల్ అధికారులకు, స్థానిక శాసనసభ్యునికి, మరియు జిల్లా కలెక్టర్ గారికి కూడా మీ ద్వారా విన్నవించుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వందలాది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన పైడమ్మ ఆలయ ప్రాంగణం










❖నాలుగో రోజుకు చేరుకున్న శ్రీ శ్రీ పైడమ్మ అమ్మవారి ఉత్సవాలు
❖అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకుంటున్న భక్తులు
❖ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో కృష్ణారావు

**పెడన డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

శ్రీ శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి ఈ ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంతం భక్తజన సందోహం గా మారింది భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రానుండడంతో ఆలయ ఈవో కృష్ణారావు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు ఈ నేపథ్యంలో భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. పూర్వము 1600 శతాబ్దములో పైడమ్మ అమ్మవారు తోటవారి ఆడపడుచుగా జన్మించి దాసువారి కోడలిగా పేరుగాంచినది. ఈ అమ్మవారు ఒకానొక రోజున పెడన గ్రామములో గల క్రిష్ణమ్మ అను నామకరణముగల బావి దగ్గరకు నీళ్ల తెచ్చుకొనుటకు వెళ్ళగా అచ్చట కొంతమంది పోకిరివారు ఒక స్త్రీని దుర్భాషలాడుచూ అసభ్యకరమైన మాటలతో నిందించుచుండగా ఆ మాటలు అమ్మవారు వినలేక బాధపడుతూ భూదేవి మాతను నీలో ఐక్యము చేసుకొనవలసినదిగా అమ్మవారు ప్రార్థించి బావిలో దూకినారు. అప్పుడు భూదేవి కరుణించి అమ్మవారిని తనలోనికి ఐక్యము చేసుకొనుటకు క్షణములో భూమి కనిపించగా శ్రీ పైడమ్మ అమ్మవారు భూదేవి మాత ఒడిలో చేరినారు. కొంతకాలమునకు ప్రస్తుతము శ్రీ పైడమ్మ ఆలయము వెనుక భాగమునగల చెరువులో అమ్మవారు శిలా రూపము అయియున్నది. పెడన గ్రామమునకు వ్యవసాయపు కూలీపనులు చేసుకొనుటకు పరిసర గ్రామముల నుండి వచ్చిన కూలివారు ఆ చెరువులో బట్టలు ఉతుకుకొనుచూ యుండగా సిలారూపమైయున్న శ్రీ అమ్మవారి రాతిమీద బట్టలు ఉతుకుతున్న ఆ ఒక స్త్రీ పైన గణసారీ రూపంలో ఉల్లాసముతో ఒంటిమీదకు పూని వచ్చి పుట్టింది వారైనా తోట వంశీయులు, అత్తింటి వారైనా దాసు వంశీయులను యిచ్చట గుడి కట్టించి ప్రతి సంవత్సరము మార్గశిర శుద్ధ పూర్ణిమనాడు మొదలుకొని 11 రోజులు శ్రీ అమ్మవారికి ఉత్సవాలు ఉత్సవములు జరిపించవలసినదిగా గణసారి ద్వారా చెప్పినట్లుగా ప్రచారంలో యున్నది. 1925 వ సంవత్సరములో శ్రీ పైడమ్మ అమ్మవారి దేవాలయమును దాసు వెంకటాచలం, తోటరామయ్య అనువార్లు పునర్నిర్మాణమును చేసియున్నారు. అప్పటినుండి తోట వంశీయులు , దాసు వంశీయులు పూజాది కార్యక్రమములు నిర్వహించుచున్నారు. ఈ ఉత్సవ కార్యక్రమములో శిడిబొమ్మకు చాలా ప్రాధాన్యత కలదు. పూర్వం శిడిబొమ్మగా మనిషిని ఉపవాసముగా యుంచి, ఆ మనిషినే శిడిబొమ్మగా ఎడ్లబండికి కట్టి ఊరేగించుకుంటూ ఆలయమునకు వచ్చి మొక్కుబడులు తీర్చుకునేవారు. బ్రిటిష్ ప్రభుత్వము వారి పరిపాలనలో అప్పటి జిల్లా కలెక్టర్ అమ్మవారి దర్శనార్థము ఆలయమునకు వచ్చి శిడిబండికి మనిషిని కట్టు ఆచారము భయంకరముగా యున్నదని ఆ పద్ధతి స్వస్తి చెప్పి శిడి బండికి శిడి బొమ్మలుగా బొమ్మలను కట్టవలసినదిగా ఆదేశించిన మీదట ఆనాటి నుండి ఈరోజు వరకు శిడి బండ్లకు బొమ్మలు కట్టి మొక్కుబడులను తీర్చుకొనుచున్నారు. సంతానము లేని వారు ఆలయము చుట్టూ పాణాసారము పడిన వారికి సంతానము కలుగును అన్నయ్య నమ్మకము వాడుకలో కలదు. ఇప్పటి పూర్వచారము ప్రకారము శ్రీ అమ్మవారు అలంకార రంగులు పూర్తి అయిన తర్వాత బందరు నుండి ఊరేగింపుగా మార్గశిర పౌర్ణమి రోజున క్రిష్ణమ్మ బావి దగ్గర పూజాది కార్యక్రమములు మంగళ హారతులు నిర్వహించిన తదుపరి శ్రీ అమ్మవారిని దేవాలయము నందు ప్రవేశించుట అమ్మవారికి ఈ 11 రోజుల జాతర ఉత్సవములో 5,7,9,10,11 రోజులు ప్రీతిపాత్రమైన రోజులు. ఆ రోజుల్లోనే చాలామంది భక్తులు తమతమ మొక్కుబడులను తీర్చుకొనుట ఆనవాయితీగా వచ్చుచున్నది. శ్రీ అమ్మవారికి 10 రోజులు జాతర ఉత్సవములు నిర్వహించిన తదుపరి 11వ రోజున అత్తింటి వారైనా దాసు వారి ఇంటిదగ్గర మహా నైవేద్యమును మేళతాళములతో తీసుకువచ్చి సమర్పించుతారు. అనంతరము శ్రీ అమ్మవారికి మేళతాళములతో , విద్యుత్ దీపాలంకరణతో , బానసంచాలతో ఆలయం నుండి తొలుతగా అత్తింటివారైనా దాసు వారి ఇంటికి తీసుకొచ్చి వడిమాల కట్టించుకొని పూజాది కార్యక్రమములు నిర్వహించి తదుపరి తమ్ముడుడైన శ్రీ పోతురాజు వారి ఆలయమునకు వెళ్లి పూజాది హారతులు అందుకొని తదుపరి పూర్వచారము ప్రకారము పుట్టింటి వారైనా తోట వారింటికి వచ్చి వడిమాల కట్టించుకొని అతి వైభవముగా గ్రామోత్సవము జరుపుకొని ఘటం గుడి దగ్గర వెళ్ళి హారతులందుకొని ఆలయములోనికి ప్రవేశించెదరు. తదుపరి ఆలయమునందు శ్రీ అమ్మ వారికి ఊయల సేవ అనంతరము మంగళ హారతులతో ఉత్సవము పూర్తి సమాప్తి అవుతుంది.

## ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వరరావు మృతి నివాళులర్పించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, వెంకట్రామ్





**పులిగడ్డ (అవనిగడ్డ): డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

జల వనరుల శాఖలో సుదీర్ఘ కాలం ఏఈగా విధులు నిర్వహించిన పులిగడ్డ వెంకటేశ్వరరావు ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. గత ఏడాది తీవ్ర అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితికి చేరి చికిత్స అనంతరం సెలవుపై ఇంటి వద్ద కోలుకుంటున్న వెంకటేశ్వరరావు నాలుగు రోజుల క్రితం మరోసారి అనారోగ్యానికి గురై విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందారు. వారి స్వగ్రామం అవనిగడ్డ మండలం పులిగడ్డలో ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. వెంకటేశ్వరరావు మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. తూర్పు కృష్ణా పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డీసీ చైర్మన్లు నిడమానూరు దిలీప్ కుమార్, బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు, అయినపూడి భానుప్రకాష్, ఇరిగేషన్ ఈఈ రావెళ్ల రవికిరణ్, డీఈ గణపతి, ఆర్ అండ్ బీ డీఈ ఎం.రమేష్, ఏఈలు, నీటి సంఘ అధ్యక్షులు, కూటమి నాయకులు నివాళులు అర్పించారు.

### చల్లపల్లిలో నివసిస్తూ సుదీర్ఘ కాలం నీటిపారుదల శాఖ ఏఈగా విధులు నిర్వహించిన పులిగడ్డ వెంకటేశ్వరరావు ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు.



గత ఏడాది తీవ్ర అనారోగ్యానికి గురై, ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన వెంకటేశ్వరరావు చికిత్స అనంతరం ఆరోగ్యం కోలుకోవటం కోసం సెలవుపై ఉన్నారు. నాలుగు రోజుల క్రితం మళ్ళీ అనారోగ్యంతో విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుఝామున మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వెంకటేశ్వరరావు పార్థివ దేహానికి వారి స్వగ్రామం అవనిగడ్డ మండలం పులిగడ్డలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## మచిలీపట్నం నియోజకవర్గ లోని రహదారుల అభివృద్ధికి పది కోట్ల అంచనా

**మచిలీపట్నం డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం నియోజకవర్గంలో 10 కోట్ల రూపాయల వ్యయంతో పలు రహదారుల అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మంత్రివర్యులు నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ నెల 9, 10 తేదీలలో రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రివర్యులు మచిలీపట్నం నియోజకవర్గం రానున్నారన్నారు. వారి సమక్షంలో నియోజకవర్గంలో చిన్నాపురం, కోన, కమ్మవారిపాలెం, తాళ్లపాలెం తదితర ప్రాంతాల్లో 10 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ రహదారుల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించుటకు అన్ని విధాల కృషి చేస్తుందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాల్లో ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని సానుకూలంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు.

నిన్నటి శుక్రవారం రోజున మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం ఉండడంతో శనివారం నిర్వహిస్తున్నామన్నారు నియోజకవర్గంలో సంవత్సరన్నర కాలంలో దాదాపు 2,264 అర్జీలు వచ్చాయని వాటన్నిటిని దాదాపు పరిష్కరించడం జరిగిందన్నారు. అలాగే ఆన్లైన్లో 208 అర్జీలు రాగా వాటిని కూడా దాదాపు పరిష్కరించడం జరిగిందన్నారు పరిష్కారం కానివి మరలా తెరచి డాష్ బోర్డులో ఉంచి తగిన చర్యల కోసం సంబంధిత అధికారులకు ప్రజలకు మెరుగైన పరిష్కారం లభించేలా చూస్తున్నామన్నారు. గృహ నిర్మాణానికి సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయన్నారు చాలామంది టిడ్కో గృహాలు కావాలని కోరుతున్నారన్నారు. జి ప్లస్ త్రీ గృహాలు పేదవారికి ఉపయోగపడే చాలా మంచి పథకం అన్నారు.

ఇప్పటికే కొంతమందికి ఆ గృహాల అవకాశం కల్పించామని అన్నారు. నియోజకవర్గం లో 6 వేల గృహాలు ఉన్నాయని పునాది స్థాయిలో నిలబడిన వాటిపై జీవన మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుందామని, అందులో 4 నుంచి 5 వేల గృహాలు త్వరలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారని గతంలో తమ గోడు వినే నాథుడు లేరని, తాను గాని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను మంజూరు చేస్తామని సంవత్సరానికి 35వేల కోట్ల రూపాయలు పింఛన్ల కింద 64 లక్షల మందికి అందిస్తున్నామని, అర్హుల పింఛన్లు తొలగించరని స్పష్టం చేస్తూ వారు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇంకా కొత్తవారికి ముఖ్యంగా 60 సంవత్సరాలు దాటిన వారికి, దివ్యాంగులకు పింఛన్లు మంజూరు చేయాల్సి ఉందని ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారన్నారు. మెగా పేరెంట్ టీచర్ సమావేశం ప్రతిష్టాత్మక కార్యక్రమమని, నూటికి నూరు శాతం విజయవంతం అయిందన్నారు. దీనివలన విద్యార్థుల స్థితిగతులను, భవిష్యత్తు తీర్చిదిద్దుటకు పాఠశాల మౌలిక వసతులు తెలుసుకునేందుకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకున్నామని రైతులతో చర్చించామని రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మిల్లర్లకు ధాన్యం తోలిన 24 గంటల్లోనే రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. నియోజకవర్గం జిల్లా రాష్ట్ర సంపూర్ణ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు.

మచిలీపట్నం నుండి రేపల్లె మీదుగా దక్షిణ భారతదేశం కలుపుతూ రైల్వే మార్గం సుగమమయ్యిందని కేంద్ర మంత్రితో మాట్లాడామని ఇందుకోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక కూడా తయారైందన్నారు. త్వరలో పార్లమెంటులో కూడా ఆమోదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అనిత, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు వెంకటస్వామి, ఇలియాస్ భాష పలువురు అర్జీదారులు పాల్గొన్నారు.

## అనారోగ్యం కారణంగా ఇరిగేషన్ ఏఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు గారు, మరణించడం చాలా బాధాకరం:- మాజీ ఎమ్మెల్యే సింహాద్రి







**అవనిగడ్డ డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

అవనిగడ్డ మండలం, పులిగడ్డ గ్రామానికి చెందిన పులిగడ్డ వెంకటేశ్వరరావు (ఇరిగేషన్ ఏఈ) గారు, తెల్లవారుజామున అనారోగ్యం కారణంగా హాస్పటల్ నందు మరణించారు, ఈరోజు మధ్యాహ్నం పులిగడ్డ గ్రామంలోని వారి స్వగృహం నందు, వెంకటేశ్వరరావు గారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు ఈ కార్యక్రమంలో అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి), వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, తదితరులు పాల్గొని వెంకటేశ్వరరావు గారి పార్థివ దేహానికి ఘన నివాళులర్పించారు.

## స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో SHARKEY హాస్టల్ బాలికలకు నూతన వస్త్ర వితరణ





**మచిలీపట్నం డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

Sharkey హాస్టల్ బాలికలకు సుమారు 75 మందికి క్రిస్మస్ సందర్భముగా నూతన వస్త్ర వితరణ కార్యక్రమం ఇండియన్ ఆర్మీ మరియు బెల్ కంపెనీలో పనిచేసి రిటైర్ అయిన శ్రీ T మాణిక్యాలరావు శ్రీమతి వినయ కుమారి గారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా బాలికలకు నూతన వస్త్ర వితరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మచిలీపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ Superintendent అయినటువంటి ఆశాలత మరియు హాస్పటల్ సిబ్బంది అయినటువంటి స్వర్ణలత, రజనీ గారు మరియు స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేసి T మాణిక్యాలరావు పుణ్య దంపతుల చేతుల మీదగా బాలికలకు నూతన వస్త్రాలు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమం ఇంత గ్రాండ్ గా జరిపించిన శ్రీ T మాణిక్యాలరావు గారి దంపతులకు SHARKEY హాస్టల్ వార్డెన్ మార్టిన్ మరియు మణి వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు. మరియు పిల్లలందరూ చాలా ఆనందించారు.

## పూసలపాడులో ఒక వ్యక్తిపై గొడ్డలితో దాడి

**గిద్దలూరు ప్రకాశం జిల్లా డిసెంబర్ 7 (లక్ష్యం న్యూస్)**

ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామంలో బొగ్గు చిన్న రంగయ్య 53 వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన వడ్డే లాజర్ వ్యక్తి గొడ్డలితో దాడి చేయడంతో చేయి మోచేతి కి తీవ్ర గాయాలు కావడంతో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రభుత్వ వైద్యులకు తరలింపు.



# వినుత్వం.. సేవా భావంతో అభాగ్యులకు రావెళ్ల ఫౌండేషన్ అండగా నిలుస్తుంది



**చల్లపల్లి లక్ష్యం న్యూస్:**
రామానగరం కు చెందిన గంజాల శ్రీను వయసు 35 అనే వ్యక్తికి పోలియో వలన కలిగిన అంగవైకల్యం తో పదిహేను సంవత్సరాల నుంచి తన పని తాను చేసుకోలేని పరిస్థితికి చేరుకున్నాడు ఐదు సంవత్సరాల క్రిందట.తల్లిదండ్రులు ఇద్దరు ఒకరి తర్వాత ఒకరు అనారోగ్యంతో మృతి చెందారు అతనికి ఇద్దరు అక్కలు ఇద్దరు లోకజ్ఞానం తెలియని అభాగ్యులు విషయం తెలుసుకున్న వెంటనే రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మొర్ల శివ, ముమ్మనేని సన్నీ, జన్ను నాంచారయ్య, పుచ్చగడ్డ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నిండా కష్టాలలో రైతులు, కౌలు రైతులు.



**మొవ్వ, డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**
ధాన్యానికి కనీస మద్దతు ధర అందిస్తామని చెబుతున్న ప్రభుత్వం మాటలు నీటి మూటలుగా మారుతున్నాయి. ధాన్యం సేకరణ లో రైస్ మిల్లర్లు, దళారులు ఆడింది ఆట గా సాగుతుంది .రైస్ మిల్లర్ల కనుసన్నల్లో రైతు సేవ కేంద్రాలు పనిచేస్తున్నాయని రైతుల కు న్యాయంగా రావలసిన ధర దక్కట్లేదని రైతులు వాపోతున్నారు. ఆర్ ఎస్ కే లో నిర్ణయించిన తేమశాతాన్ని ఏ రైస్ మిల్లు కూడా పరిగణలోకి తీసుకోవట్లేదు. రైస్ మిల్లు తేల్చిన తేమ శాతం నికరంగా కావడం తో ఆర్ఎస్కేలు ఉన్న ప్రయోజనం లేదని రైతులు వాపోతున్నారు. ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలోని అత్యధికంగా కృష్ణా జిల్లాలో 1,55,000 హెక్టార్లు లో విస్తీర్ణం వరి పంట సాగుఅయినది. అక్టోబరు వచ్చిన మొంథా తుఫాన్ దెబ్బకు వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. తరువాత డిసెంబర్ 4వ తేదీ వరకు దిత్వా తుఫాన్ ప్రభావం కారణంగా సాధారణ పద్ధతుల్లో వరి కోతలు కోసేందుకు అవకాశం లేకుండా పోయింది .డిసెంబర్ 4వ తేదీ వరకు యంత్రాలతోనే వరి పంటను నూర్పిడి చేశారు. వాతావరణ మార్పులకు కారణంగా ఆరబెట్టుకునే అవకాశం లేకపోవడంతో యంత్రాలతో నూర్చిన వెంటనే మిల్లుకు తరలించారు, ఈ క్రమంలో రైతు అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు రైస్ మిల్లర్లు ,దళారులు నాణ్యమైన ధర అందించలేదని రైతులు ఆవేదన వెలిబుచ్చినారు. నాణ్యత ప్రమాణాలు తేమశాతం చూడకుండా 75 కేజీలు బస్తా ఏ గ్రేడ్ ధాన్యానికి 1575 కామన్ రకానికి 1450 మాత్రమే ధరకు కొనుగోలు చేయటం జరిగినది. (మానుగాయ లేని) 17 తేమశాతం ఉంటే ఏ గ్రేడ్ ధాన్యానికి బస్తా కు 1792 రూపాయలు కామన్ రకానికి 1777 రూపాయలు చెల్లించాలి. మొవ్వ మండలంలో మానుగాయ లేని ధాన్యానికి సగటున రైతులకు ఆర్ఎస్కే ద్వారా అమ్మగా దక్కిన రేటు 1400 నుంచి 1500 వరకు 18 శాతం తేమ శాతం బట్టి వచ్చినది. ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర కనుచూపుమేర లో దక్కని పరిస్థితి ఏర్పడింది. తుఫాన్ వలన వరి పంటకు మానుగాయ వచ్చిన రైతులకు నిబంధనలు మార్చి ఆదుకుంటాం అన్న భరోసా కూడా ప్రభుత్వం ఇవ్వలేకపోయింది. ఆర్ఎస్కేలకు వచ్చిన గోను సంచులు, టా ర్పాలిలు త్రీమన్ కమిటీ అనుయులకు దక్కినట్టు కొన్ని గ్రామాల్లో బయటపడింది. ఆర్ ఎస్ కే లో కూడా రాజకీయాలు చోటు చేసుకున్నాయి.తుఫాన్ వలన మానుగాయ ఉన్న వరి ధాన్యం బస్తా 1000 రూపాయలు లేదా 1200 రూపాయలకు రైతులు దిక్కులేని స్థితిలో ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకోవాల్సిన పరిస్థితులు దాపురించాయి. ఒక్కొక్క రైతుకు వస్తాకు 100 రూపాయలు నుండి 250 వరకు నష్టపోయామని రైతులు వాపోతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో దెబ్బ తిన్నా ధాన్యానికి కొనుగోలు చేయడానికి గతంలో ప్రభుత్వాలు నాణ్యత ప్రమాణాలు కొంతమేర చదలించటం జరిగింది . ఈ సీజన్లో కూటమి ప్రభుత్వం నాణ్యత ప్రమాణాలు సడలించక పోవడంతో రంగు మారిన ధాన్యాని అడిగినంత ధరకు అమ్ముకోవలసిన వస్తుందని రైతులు కన్నీళ్ళతో ఆవేదన చెందడం జరిగినది. మొవ్వ మండలంలో 1700 రూపాయలకు ధాన్యాన్ని అమ్మిన రైతులు చూసినట్లయితే



వేళ్లలో లెక్కపట్టే పరిస్థితి ఏర్పడింది. ఒకపక్క పకృతి వైపరీత్యాల తో దెబ్బతిన్న రైతు, కౌలు రైతులు మరొక రకంగా ప్రభుత్వ విధానాలు వలన పూర్తిగా అప్పులు పాలై నష్టపోయినారు. ఇంకా జిల్లాలో దెబ్బతిన్న ధాన్యం లక్షల క్వింటాల్లో రాబోతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని దెబ్బతిన్న వరి ధాన్యానికి రంగు మారిన వరి ధాన్యానికి నిబంధనలను సడలించి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం మాటల్లో కాక చేతల్లో చూపాలని ఎ పి కౌలు రైతు సంఘం డిమాండ్ చేస్తుంది. లేకపోతే రైతులు ఈ ప్రభుత్వానికి సుదూరం లో వచ్చే స్థానిక ఎన్నికల్లో తగు గుణపాఠం రైతులు , కౌలు రైతులు నుంచి ఎదురుకోవాల్సిన పరిస్థితి తప్పదు. ప్రభుత్వమే తనకు తానుగా ప్రజల నుంచి రైతుల నుంచి వ్యతిరేకత ను కొనితెచ్చు కుంటుందని తెలియజేయడం జరుగుతుంది. శనివారం వివిధ ఆర్ఎస్కే లో జరుగుతున్న ధాన్యం సేకరణ గురించి మండలంలో పర్యటించి వివరాలు ఆయా ఆర్ఎస్కేల బాధ్యుల నుండి సేకరించటం జరిగినది. ఈ పర్యటనలో శీలం నారాయణరావుతో పాటు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. శీలం నారాయణరావు ఎ పి కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి.

# అన్నా,చెల్లెలు వస్త్ర బహూకరణలో వైసిపి నేత వరికూటి



**తెనాలి,డిసెంబరు 7 (లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో)**
కొల్లూరు మండల పరిధిలోని ఈపూరు గ్రామంలో మంచాల సురేష్ , ఎస్తేరు కుమార్తె స్మిత,కుమారుడు శామ్యూల్ తేజల వస్త్ర బహూకరణ కార్యక్రమంలో ఆదివారం వేమూరు వైసీపీ ఇన్చార్జి వరి కూటిఅశోక్ బాబు హాజరై చిరంజీవులను ఆశీర్వదించారు. ప్రతి కుటుంబం పిల్లాపాపలతో ఆనందంగా ఉండాలని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు వారిని విద్యారంగం వైపు మళ్ళించాలని, ఆకాంక్షించారు. పిల్లలు తల్లిదండ్రుల మాటలే శిరోధార్యాంగా తీసుకుని, చదువులపై దృష్టి సారించి, ఉత్తమ ఫలితాలు సాధించాలని,అప్పుడే తల్లిదండ్రులు కన్న కలలు సాకారం అవుతాయన్నారు. వరికూటి రాకతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెరికల పద్మారావు, మండల కన్వీనర్ ఎస్ మల్లేశ్వరరావు, పల్లె కోన గ్రామ సర్పంచ్ బి.ప్రతాప్, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కుర్నూతలలో పర్యటించిన అటవీ శాఖ డైరెక్టర్ ఎర్రగొల్ల రెడ్డయ్య డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**
అగ్రహారం టిడిపి వార్డు మెంబర్లు కొత్తపల్లె ఓబులమ్మ , మావిళ్ళ గీత ఆస్వానం మేరకు అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి ఉమాపతి రెడ్డి తేనేటి విందుకు హాజరయ్యారుఈ సందర్భంగా అగ్రహారం టపాసులు పేలుస్తూ పూల తో అగ్రహారం టిడిపి వార్డు మెంబర్లు,నాయకులు ఘన స్వాగతం పలికారు టిడిపి వార్డు మెంబర్లు కొత్తపల్లె ఓబులమ్మ,మావిళ్ళ గీత మాట్లాడుతూ మా ఊరి నందు రోడ్లు సరిగా లేవని ,డ్రైనేజీలు లేనందు వలన మురుగు నీరు రోడ్ల పై పారుతున్నాయని వాటి వళ్ల అనారోగ్యం భారిన పడుతున్నాం అని దయచేసి సిమెంట్ రోడ్లు,డ్రైనేజీలు,మంజూరుకు సహకరించాలని కోరారు అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్ ను , మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి నీ కోరగా అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ..మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆయన చొరవ తో మీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లె నాగేంద్ర,మావిళ్ళ గిరి బాబు,మావిళ్ళ గిరి, మండ్ల



అటవీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగోల రెడ్డయ్య మాజీ డిసిసిబి చైర్మన్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి కి ఘన స్వాగతం పలుకుతున్న తెదేపా కార్యకర్తలు.

వెంకటరమణ ,, దామ నారాయణ, కొత్తపల్లె నాగరాజ, జొన్న శ్రీనివాసులు, మండ్ల పవన్ కుమార్,మండ్ల వెంకటేష్,మహేంద్ర, రెడ్డిశివ, దాదీనేని పవన్ కుమార్ కొత్తపల్లె యోగాంజినేయులు,మణి,మావిళ్ళ మారుతి, అన్నయ్య ,గంగరాజు, నియోజకవర్గ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్, పచ్చిపాల ధర్మా రెడ్డి హాస్పిటల్ కమిటీ చైర్మన్ వెంకట్రామరాజు, జి వెంకట్రామ రాజు,మాజీ ఎంపిటిసి రాజేంద్ర రెడ్డి,పటాన్ సాదుల్లా,గోర,jk టైలర్, రవి ఆచారి,గురుమూర్తి,మాజీ డీలర్లు వెంకటేష్, రామయ్య , నసరుద్దీన్ , తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా బాక్సింగ్ పోటీలు



**గుంటూరు డిసెంబర్ 7 (లక్ష్యం న్యూస్)**
బాక్సింగ్ వంటి క్రీడల ద్వారా వ్యాయామం, ఆరోగ్యం పెంపొందిస్తుందని బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చిరంజీవి కార్యదర్శి ఆరిఫ్ ఖాన్,సాయి ఫణీంద్ర, చరిత రెడ్డి డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎస్ వి ఎన్ కాలనీ తారకరామా నగర్ లోని ఓల్డ్ స్కూల్ ఆఫ్ మిక్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ లో జరిగిన జిల్లా స్థాయి పురుషుల మరియు మహిళల పోటీలలో వారు పాల్గొన్నారు.18- 40 వయసు మధ్య కల క్రీడాకారులు పాల్గొన్న పోటీలనువారు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి,సాయి ఫణీంద్ర తదితరులు మాట్లాడారు .గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా క్రీడా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. బాక్సింగ్ క్రీడల ద్వారా వ్యక్తిగతంగా పోటీపరంగావ్యాయామంపెంపొంది ఆరోగ్యయుత జీవనానికి బీజం ఏర్పడుతుందన్నారు. వ్యాయామం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని ప్రకటించారు .బాక్సింగ్ పురుషుల, మహిళల పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో పలువురు క్రీడాకారులు హోరాహోరీగావిజయం కోసం పోరాడారు .ప్రత్యర్థులపై విజయం కోసం నైపుణ్య ప్రతిభను ప్రదర్శించారు

# కుటుంబ విలువలు భావి తరాలకి అందించే భాద్యత మహిళలు చేపట్టాలి.-యామినిశర్మ

**గుంటూరు సిటీ :డిసెంబర్ 7(లక్ష్యం న్యూస్)**
స్థానిక ఎన్జీవో కాలనీలోని మెట్టు అంజిరెడ్డి కళ్యాణ మండపంలో హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 1050 మంది హిందూ బంధువులు హాజరయ్యారు. ప్రముఖ వక్తలుగా శ్రీ స్వామీజీ మెళ్ళ చెరువు సుబ్రమణ్య శర్మ, బీజేపీ రాష్ట్ర నాయకురాలు శ్రీమతి యామిని శర్మ, ఆర్.ఎస్.ఎస్ ఆంధ్రప్రదేశ్ మీడియా విభాగ ఇంచార్జ్ శ్రీ అవ్వరు శ్రీనివాస్, మరియు విభాగ్ భౌద్ధిక ప్రముఖ కలగా శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్వామీజీ శర్మ గారు హిందూ సమాజ ఐక్యత అవసరాన్ని ఉద్ఘాటించారు. యామిని శర్మ గారు సమాజంలో వివక్షతలను తొలగించి సమానత, సమరసతతో జీవించాలన్నారు. కుటుంబ విలువలను పిల్లలకు అందించడంలో మహిళల భూమిక ముఖ్యమని చెప్పారు. ఆర్.ఎస్.ఎస్ నేత శ్రీనివాస్ గారు కులవృత్తుల్లోకి ప్రవేశిస్తున్న బయటివారి కారణంగా హిందూ జీవన విధానంపై వస్తున్న ప్రభావాలను వివరించారు. లవ్ జిహాద్ వంటి ప్రమాదాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తరువాత విజేత స్కూల్ చెరుకూరి శ్రీహరి, ఆడకా శ్రీను, మహేశ్వరానంద, బాలస్వామి,



శైలజమ్మ, చావల కోటేశ్వరరావు, అడప శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. దేవాలయాలలో మర్యాదపూర్వక దుస్తులు, శీలవంతమైన నడవడిక పాటించాల్సిన అవసరాన్ని వారు రేకెత్తించారు. చివరిగా కలగా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం 100 ఏళు గా హిందూ రక్షణలో చేస్తున్న సేవలను వివరించారు. దేశంలోనూ, విదేశాల్లోనూ సంఘ విస్తరణ హిందూ సమాజ శక్తివంతతకు సూచిక అని పేర్కొన్నారు. శాఖలు బలంగా ఉన్న చోట హిందువులు రక్షితంగా ఉన్నారని, శాఖలు లేని ప్రాంతాల్లో సమస్యలు తీవ్రమని చెప్పారు. కార్యక్రమంలో క్విజ్, సాంస్కృతిక ప్రదర్శనలు, ఏకపాత్రాభినయం, భరతనాట్యం ఆకట్టుకున్నాయి. చివరిలో సత్కారాలు, ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. వేదిక నిర్వహణ డాక్టర్ రాధాకృష్ణ అంకరాజు, నాగేశ్వరరావు, ఏ.వి. రమణమూర్తి గారు నిర్వహించగా, ప్రచార బాధ్యతలు అంకయ్య, సమన్వయం నిరంజన్ చేపట్టారు.

# అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో చోరీ



**తెనాలి,డిసెంబరు 7 (లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో)**
తెనాలి మండల పరిధిలోని కొలకలూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి దేవాలయంలో శనివారం రాత్రి దుండగులు హుండి పగలగొట్టి చోరీ కి పాల్పడ్డారు. ఆలయ పూజారి ఆదివారం తెల్లవారుజామున పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు రాగా, హుండీ తాళం పగలగొట్టి ఉండటం గమనించి,, ఆలయ ఇ.వో. కి సమాచారం అందించారు. ఈవో ఇచ్చిన ఫిర్యాదు మేరకు, రూరల్ ఎస్సై కె. ఆనంద్ కేసు నమోదు చేసి, క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు. త్వరలో కేసును చేదిస్తామని, ఆయన అన్నారు.

# ఉచిత వైద్య సేవలను పేదలంతా సద్వినియోగం చేసుకోవాలి



**గుంటూరు డిసెంబర్ 7 (లక్ష్యం న్యూస్)**
సమాజంలోని సేవా సంస్థలు,, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను పేదలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఆదివారం పాత గుంటూరు బాలాజీ నగర్ 5వ లైన్ లోని హిందూ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు . కాపు జేఏసీ క్లస్టర్ కన్వీనర్ ఐల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాపునాడు నేతలు బండ్రెడ్డి చందు, కార్పొరేటర్ ఎలావుల అశోక్ హాస్పిటల్ అధినేత కోటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఉచిత వైద్య శిబిరంలోని పేదలను పరామర్శించారు. ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం కూడా పేదల ఆరోగ్య భాగ్యానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుందని నసీర్ అహ్మద్ . జేవిఎం హాస్పిటల్ నిర్వాహకులు పేర్కొన్నారు. సుమారు ఇప్పటివరకు 700 కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి ఆరోగ్య సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు ఆరోగ్య భాగ్యాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తుందని నసీర్ అహ్మద్ ప్రకటించారు.

# ఏపీఎన్ ఎన్జీఓ చల్లపల్లి యూనిట్ అధ్యక్షునిగా మాధవేంద్రరావు

**చల్లపల్లి డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**
ఏపీఎన్ ఎన్జీఓ అసోసియేషన్ చల్లపల్లి యూనిట్ నూతన అధ్యక్షునిగా చల్లపల్లి పంచాయతీ ఈఓ పేర్ని వెంకట మాధవేంద్రరావు ఎన్నికయ్యారు. ఆదివారం చల్లపల్లి ఎంపీడీఓ కార్యాలయం హాలులో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షునిగా మాధవేంద్రరావు, కార్యదర్శిగా సీహెచ్.వీ.డీ ప్రసాదరావు, అసోసియేట్ అధ్యక్షునిగా పీ.బ్రహ్మానందరావు, ఉపాధ్యక్షులుగా జీవీ రమణ, ఎం.రాజకుమారి, వై.శాంసన్ బాబు, సంయుక్త కార్యదర్శులుగా జీ.రాంబాబు, ఏ.శ్రీనివాసరావు, అబ్దుల్ వాజీద్, వై.శివ నాగలక్ష్మి, కోశాధికారిగా కే.రామ కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**పర్యవేక్షణ** చల్లపల్లి యూనిట్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ నాయకులు తోట సుధాకరరావు పర్యవేక్షణలో ఎన్నికల అధికారి బీ.రాజేంద్ర కుమార్, సహాయ ఎన్నికల అధికారి శిర్విశెట్టి సురేష్ ఈ ఎన్నికలు నిర్వహించారు.

**సత్కారం** అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ.వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతీ ఏఓ సీతారామయ్య, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నూతన కార్యవర్గమును ఘనంగా సత్కరించారు.



**జిల్లా కౌన్సిల్ సభ్యులుగా..**అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా యార్లగడ్డ పంచాయతీ ఈఓ చెరుకూరి శ్రీనివాసరావు, వెలువోలు ద్రాక్షాయణి, వెంకటేశ్వర్లు, వీఆర్ఓలు ఓగిరాల నాగ మల్లేశ్వరరావు, తూము శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.

**ఈసీ సభ్యులుగా..**చల్లపల్లి యూనిట్ ఈసీ సభ్యులుగా కళ్లేపల్లి రవి అంకినీడు, పూషడపు విష్ణు, వేమూరి లావణ్య, వై.నాగలక్ష్మి, ఎస్.నాగలక్ష్మి ఎన్నికయ్యారు.

# నరసరావుపేటలో ఘనంగా డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్-2025

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు







**నరసరావుపేట డిసెంబర్ 07 (లక్ష్యం న్యూస్)::** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ) నరసరావుపేట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఐఎంఏ భవనంలో 'డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్-2025' కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు, వైద్య నిపుణుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా క్రీడా ఉత్సవాన్ని ప్రారంభించారు. పలువురు వైద్యులు, విద్యార్థులు, ఐఎంఏ సభ్యులు ఈ క్రీడల్లో పాల్గొని, క్రికెట్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, క్యారమ్, చదరంగం తదితర ఆటల్లో పోటీ పడ్డారు. విజేతలకు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అవార్డులు, ధృవీకరణ పత్రాలు ప్రదానం చేశారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. అలాంటి సమయంలో క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఐఎంఏ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని కొనియాడారు.

# కులమతాలు వర్గ ప్రాంతీయాభిమానాలకు అతీతుడు పొట్టి శ్రీరాములు: ప్రత్తిపాటి









- 58 అడుగుల అమరజీవి కాంస్య విగ్రహ ఏర్పాటులో అందరి భాగస్వామ్యం ఉండటం హర్షనీయం
- యువనేత రాకేశ్.. రోశయ్య స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నా
- పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటు చర్చావేదికలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

కులమతాలు...వర్గాలు..ప్రాంతీయాభిమానానికి అతీతమైన మహోన్నతుడు స్వర్గీయ పొట్టి శ్రీరాములని, ఆయన తెలుగుజాతికోసం చేసిన త్యాగాన్ని, సేవల్ని తెలుగుప్రజలు చిరకాలం గుర్తుంచుకో వాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో రాజధానిలో ఏర్పాటుచేయనున్న పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఏర్పాటుపై పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆదివారం నిర్వహించిన చర్చావేదికకు ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా తొలుత రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేశ్, ఆర్యవైశ్య ప్రముఖులు, కూటమినాయకులతో కలిసి ప్రత్తిపాటి అమరజీవి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రత్తిపాటి చిత్రపటానికి ఆర్యవైశ్యులు పాలాభిషేకం చేశారు.

**58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహం..**

ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి, మనకంటూ ఒక గుర్తింపును ఇచ్చిన మహానుభావుడు, త్యాగధనుడు పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహంతో పాటు, రాజధాని అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు స్మృతివనం, మ్యూజియం, లైబ్రరీ ఏర్పాటు చేయడం ప్రజలందరికీ గర్వకారణమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగుజాతి ఉనికి ఉన్నంత కాలం నిలిచి ఉంటుందన్నారు. విగ్రహ ఏర్పాటులో రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల్ని భాగస్వాముల్ని చేయాలనే మంచి ఆలోచనతోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేశ్ మంచి కార్యక్రమం చేపట్టారని ప్రత్తిపాటి ప్రశంసించారు. విగ్రహ ఏర్పాటుకు భూమిచ్చిన ప్రభుత్వం, నిధులివ్వడం సమస్యకాదని, కానీ మనజాతి గర్వించే మహానాయకుడి ప్రతిమలో అందరి భాగస్వామ్యం.. సహకారం ఉండటం ఆమోదనీయం.. హర్షనీయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉన్నంత కాలం వారి ఎదుగుదలను ఎవరూ అడ్డుకోలేరన్నారు.

**రాకేశ్ కూడా రోశయ్య స్థాయికి ఎదగాలి..**

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్, యువనాయకుడు డూండీ రాకేశ్ వ్యక్తిత్వంలో, పనితనంలో తనకు తానే సాటి అని, ప్రత్యేక గుర్తింపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేశ్ మన్ననలు పొంది, వారికి ప్రీతిపాత్రమైన వ్యక్తిగా నిలిచాడని ప్రత్తిపాటి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య తనను ఎంతగానో అభిమానించేవారన్న ప్రత్తిపాటి..పార్టీలకు అతీతంగా ప్రజలకోసం ఆయన స్పందించే తీరు ఎప్పటికీ మరువలేనిదన్నారు. తానెప్పుడు వెళ్లి కలిసినా.. పుల్లారావు అడిగే ప్రతి పని చేయమని అధికారులకు చెప్పేవారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గతానుభవాల్ని గుర్తుచేసుకున్నారు. ఆయన స్థాయికి డూండీ రాకేశ్ ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, అది కష్టమైనా రాకేశ్ సాధిస్తాడనే నమ్మకం తనకుందని ప్రత్తిపాటి చెప్పారు. రాకేశ్.. తాను లోకేశ్ తో కలిసి యువగళం పాదయాత్రలో సుదీర్ఘకాలం పాల్గొన్నామని, నేడు రాజధానిలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటులో రాకేశ్ పాత్ర ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అత్తులూరి సుబ్బు, ఐనవోలు సాంబశివరావు, కొత్త కోటేశ్వరరావు , రాచమల్లు సూర్యారావు, కనమర్లపూడి రమేష్, అమరా మణి కుమార్, గుర్రం సాంబశివరావు , చెవూరి కృష్ణమూర్తి, మమ్మీ డాడీ శ్రీను, రాచుమల్లు బద్రి, కొత్తూరి ప్రదీప్, గుప్తా, మద్ది అప్పారావు, కొలిశెట్టి రంగా, అమరా రమాదేవి, కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కూనల ప్రమీల, కాకరపర్తి రజనీ, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఇంటికే సి సి ఐ బయ్యర్ ని ప్రత్తి కొనుగోలు

**నందిగామ డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

మాట ఇచ్చిన విదంగా రైతు ఇంటికే సి సి ఐ బయ్యర్ ని తీసుకువెళ్లి ప్రత్తి కొనుగోలు చేసాము. అమ్మినేని జ్వాలా ప్రసాద్ AMC వైస్ చైర్మన్. ప్రియతమఏపీ విప్ ఎమ్ ఎల్ ఏ తంగిరాల సౌమ్య ప్రత్తి రైతుల ఇబ్బందులను గమనించి సి సి ఐ బయ్యర్స్ తో సంప్రదించి రైతుల ఇంటివద్ద కె వెళ్లి ప్రత్తి కొనుగోలు చేసే విధంగా మాట్లాడి ఈరోజు హనుమంతుపాలెం మరియు మునగచెర్ల గ్రామాల లో AMC సిబంది తో కలిసి బయ్యర్స్ ప్రత్తి కొనుగోలు చేయటంజరిగింది. రైతులునందిగామ MLA కి బయ్యర్స్ కి AMC సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు.





# రౌడీ షీటర్స్ కు కౌన్సిలింగ్ నందిగామ ఏసీపీ తిలక్





**నందిగామ డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

విజయవాడ పోలీస్ కమిషనర్ ఆదేశాలు మేరకు ప్రతి ఆదివారం రౌడీ షీటర్స్ ని పోలీస్ స్టేషన్ కీ పిలిపించి కౌన్సిలింగు చేశారు. నందిగామ ఏసీపీ తిలక్ పోలీస్ స్టేషన్ కీ వచ్చి సి ఐ నాయుడు ఎస్ ఐ శతకర్ణి, ఎస్ ఐ సూర్య వంశీ . రౌడీ షీటర్స్ నీ మంచిగా మార్పు చెంది సమాజం లో ఏలాంటి గొడవ లో పాల్గొన కూడదు అని చెప్పినారు. ఏదైనా చిన్న గొడవ లో ఉన్న వారిని బహిష్కరణ చేస్తామని మంచిగా ఉన్నవాళ్లకి రౌడీ షీట్స్ క్లోజ్ చేస్తామని ఏ సీ పి రౌడీ షీటర్స్ కు తెలియపరిచారు.

## ఉత్సాహభరితంగా నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్-2025పోటీలు




**గుంటూరు డిసెంబర్ 7 (లక్ష్యం న్యూస్)**

కరాటే ఒంటి క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం ,మానసిక ఆరోగ్యం పెంపొందుతాయని ఎమ్మెల్యే మాధవి వెల్లడించారు.ఎన్టీఆర్ స్టేడియంలో ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, నేటి సమాజంలో ప్రతి ఒక్కరికీ సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ సాధన వలన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానసిక స్థైర్యం పెంపొందుతాయని తెలిపారు. పిల్లలు క్రీడలను కేవలం డిఫెన్స్ కోసం మాత్రమే కాకుండా జీవితాన్ని శాంతంగా, నియమపాలనతో నడిపించే విలువైన శిక్షణగా స్వీకరించాలని ఎమ్మెల్యే సూచించారు. గత 25 సంవత్సరాలుగా పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందించి నేషనల్ స్థాయికి తీసుకెళ్తున్నందుకు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ సురేష్ ని మరియు నిర్వాహక బృందాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఛాంపియన్షిప్ ద్వారా గుంటూరు పిల్లలు దేశవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుకునే అవకాశాలు లభిస్తున్నాయని, మరిన్ని యువతను మార్షల్ ఆర్ట్స్ వైపు ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కార్యక్రమంలో పొదిలి వాసు, పోపురి నరేంద్ర, చింతకాయల శివ, బైరీ కళ్యాణ్ , లలిత శాస్త్రి మరియు బాలబాలికలు, ట్రైనర్లు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో - జానీ భాష

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ రెడ్డి ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణం..



**మాచర్ల, డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పాలనలో మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి బాటలో వేగంగా ముందుకు సాగుతోందని మాజీ కౌన్సిలర్ జానీ భాష తెలిపారు. ఆదివారం మాచర్ల పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, అంతేకాకుండా అప్పట్లో టిడిపి నేతలపై తప్పుడు ఆక్రమణ కేసులు నమోదు చేశారని అన్నారు.ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలు లో ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పేద ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలన్నీ చంద్రబాబు ప్రభుత్వ హయాం లోనే సమర్థవంతంగా అందుతున్నాయని అన్నారు.వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్ల ను వెయ్యి రూపాయలు పెంచి రూ.4,000లకు పెంచిన నేపథ్యంలో ప్రతి నెల ఒకటో తేదీన సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. మాచర్ల పట్టణం గతంలో ఎప్పుడూ లేనంతగా అభివృద్ధి దిశగా వేగంగా సాగుతోందని జానీ భాష స్పష్టం చేశారు.

## విడదలహనుమంతరావు పార్థివదేహానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

పురుషోత్తపట్నం వాస్తవ్యులు విడదల శ్రీనివాసరావు తండ్రి హనుమంతరావు స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థీవదేహానికి నివాళులు అర్పించి,వారి కుమారులు శ్రీనివాసరావు-నరసయ్యను, వారి కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు, నరసరావుపేట వాస్తవ్యులు నార్ల మారుతి తల్లి సుబ్బాయమ్మ కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకొని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ నరసరావుపేట పట్టణంలోని వారి స్వగృహమునందు ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించరు.ఈ కార్యక్రమంలో వారివెంటఇమ్మడి జానకిపతి,తోట కిషోర్, తోట రామకోటేశ్వరరావు, తోట వెంకట బ్రహ్మస్వాములుతదితరులు ఉన్నారు.

## అయ్యప్పదర్శనానికివెళుతున్నస్వాములకు శుభాకాంక్షలు తెలియజేసిన మర్రిరాజశేఖర్



**చిలకలూరిపేట డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

రూరల్ మండలం యడవల్లి గ్రామ వాస్తవ్యులు అయ్యప్ప స్వామి మాల స్వీకరించి 41 రోజులు త్రికరణ శుద్ధిగా ఆహార నియమాలు పాటిస్తూ కఠిన దీక్షను పూర్తిచేసుకుని నేడు శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం, దీక్ష విరమణ కోసం యడవల్లి గ్రామంలోని స్వయంభుగా వెలిసిన శివాలయము నందు గురుస్వామిచే ఇరుముడి కట్టించు కొనుచుండగా పండుగలా జరుగుచున్న ఆ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి అయ్యప్ప స్వామి దీక్ష విరమణ కోసం వెళ్తున్న స్వాములు గాయాల నాగయ్య, వెంగళశెట్టి పూర్ణచంద్రరావు, మహంకాళి వెంకయ్య, అవ్వారు శ్రీను, దొడ్డి సుబ్బారావు ను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసి మీ ప్రయాణం సురక్షితంగా సుఖవంతంగా జరిగేలా దేవుని ఆశీస్సులు మీపై ఉంచాలని ఆ అయ్యప్ప స్వామిని కోరుకున్నట్లు మర్రి రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంటవేజర్ల కోటేశ్వరరావు, తోట పుల్లయ్య, ఉయ్యాల వెంకటరావు, వెంగళశెట్టి కొండలు, వెంగళశెట్టి సుబ్బయ్య తదితరులున్నారు.

## నేడు మాచర్లలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



**మాచర్ల: డిసెంబర్ 07 లక్ష్యం న్యూస్**

మాచర్ల తాసిల్దార్ కార్యాలయంలో నేడు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.మాచర్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలు ఉంటే పీజీఆర్ఎస్ వేదిక ద్వారా ఫిర్యాదులు అందజేయవచ్చని సూచించారు. అందిన ఫిర్యాదులను వెంటనే రిజిస్ట్రేషన్ చేసి, నిర్ణీత గడువు లోపు పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు పాల్గొని ప్రజల వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కిరణ్‌కుమార్ కోరారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
సోమవారం 8-12-2025

# చిన్నారిని ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్




**చిలకలూరిపేట డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

రూరల్ మండలం గోవిందపురం వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుప్పాల సాంబశివరావు మనమరాలు ( కుప్పాలరామకోటేశ్వరరావు కుమార్తె) మొదటి పుట్టినరోజు వేడుకలు వారి స్వగృహం వద్ద జరుగుచుండగా ఆ వేడుకలలో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొని చిన్నారి శ్రీ వేదాంన్షిక ని ఆశీర్వదించరు.ఈ వేడుకలో వారివెంట నీరుకొండ బసవయ్య, వేజర్ల కోటేశ్వరరావు, జవ్వాది కోటేశ్వరరావు, పమిడి శ్రీనివాసరావు, కుప్పాల గోవిందయ్య, కుప్పగిరి ఏడుకొండలు, కోమటినేని వెంకటేశ్వర్లు, చాపలమడుగు రామకృష్ణ తదితరులున్నారు.

# తూర్పులో రౌడీషీటర్లకు హెచ్చరిక



**గుంటూరు డిసెంబర్ 7 (లక్ష్యం న్యూస్)**

రౌడీ షీటర్ లంతా సత్ప్రవర్తనతో మెలగకపోతే కఠిన చర్యలు తప్పవని తూర్పు డిఎస్పి అబ్దుల్ అజీజ్ హెచ్చరించారు. ఆదివారం గుంటూరు ఈస్ట్ పరిధిలోని రౌడీషీటర్లకు పోలీస్ ప్యారడ గ్రౌండ్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లాలాపేట, పాత గుంటూరు, కొత్తపేట పోలీస్ స్టేషన్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. తమ తమ ప్రాంతాల్లో గౌరవంగా, మర్యాదగా రౌడీషీటర్లు మెలగాలని, నేరపత్రికి ప్రవృత్తికి దూరంగా ఉండి ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రవర్తించాలన్నారు. ఎవరికైనా ఎటువంటి ఇబ్బంది కల్పిస్తే ,కఠిన చర్యలు ఖాయమని హెచ్చరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, వాటితో సంబంధం ఉన్న రౌడీషీటర్లకు, ఇతరులకు కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి అబ్దుల్అజీజ్ హెచ్చరించారు. తమదైన శైలిలో వారికి హితోపదేశం చేశారు.

## వెల్దుర్తి లో పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం :తాసిల్దార్ రాజశేఖర్ నాయక్

**మాచర్ల : డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

స్థానిక తహసీల్దార్ కార్యాలయం లోనేడు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రాజశేఖర్ నాయక్ తెలిపారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృత్తిక శుక్లా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన వెల్లడించారు.వెల్దుర్తి ,తో పాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలు ఉంటే నేరుగా ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదులు అందజేయవచ్చని ఆయన సూచించారు. అందిన ఫిర్యాదులను వెంటనే రిజిస్ట్రేషన్ చేసి, నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పేర్కొన్నారు.



## క్రీడల వల్ల మానసిక వికాసం శారీరక దృఢత్వం కలుగుతుంది
## మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని




**చిలకలూరిపేట డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

పట్టణంలోనీ పెదనందిపాడు రోడ్డు మార్గంలో వున్న సెయింట్ చార్లెస్ హైస్కూల్ లో ఆదివారం వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పట్టణ ఎస్ఐ చెన్నకేశవులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు ప్రతి విద్యార్థి క్రీడలలో కూడా రాణించాలన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. క్రీడల వలన మానసిక వికాసం, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ సుపీరియర్ సిస్టర్ శాంతి, పాఠశాల ప్రిన్సిపాల్ యం.సుప్రియ తో పాటు సమాజ సేవకులు చుక్క విన్సెంట్ పాల్, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ బుడే విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

## వైఎస్ఆర్సీపీ పల్నాడు జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షునిగా
## షేక్. అబ్దుల్ ఆరిఫ్ నియామకం
### ఆదేశాలు జారీ చేసిన వైసీపీ అధినేత వైఎస్. జగన్ మోహన్ రెడ్డి

**నరసరావుపేట డిసెంబర్ 07 (లక్ష్యం న్యూస్)::**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షునిగా మాచర్ల నియోజకవర్గం కారంపూడికి చెందిన షేక్. అబ్దుల్ ఆరిఫ్ ను నియమిస్తూ వైసీపీ అధ్యక్షులు వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు చేశారు. ఆరిఫ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియశిలక కార్యకర్తగా పనిచేస్తూ మొదటినుంచి మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి కి వీరవిధేయునిగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు మైనారిటీ విభాగంలో జిల్లా ఉపాధ్యక్ష పదవి వైసీపీ కట్టబెట్టింది. తన నియామకానికి సహకరించిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి కి ఈ సందర్బంగా అయన ధన్యవాదములు తెలిపారు. ఆరిఫ్ నియామకం పట్ల పలువురు వైసీపీ నాయకులు ఆరిఫ్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# పేదల ఆరోగ్యమే కూటమిప్రభుత్వ తొలి ప్రాధాన్యత : ప్రత్తిపాటి




- ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించడాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్ వరంగా భావిస్తోంది
- వినికిడి సమస్యల రహిత నియోజకవర్గమే లక్ష్యంగా చెవిటి, మూగవారికి ఉచిత వైద్య శిబిరం
- వైద్య పరీక్షలతో పాటు.. రూ.20వేల లోపు విలువైన వినికిడి పరికరాలు ఉచితంగా అందజేత
- ప్రత్తిపాటి ఫౌండేషన్, దీన్ దయాళ్ శ్రవణ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 39వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

పేదల ఆరోగ్యరక్షణకోసం అందించే ఉచిత వైద్యసేవలే తమకు, తమ ప్రభుత్వానికి ఎక్కువ సంతృప్తి నిస్తాయని, ప్రజారోగ్య రక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యతని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు పీ-4 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థలు. ప్రముఖ వైద్యుల సహాయ సహకారాలతో పేద, మధ్య, దిగువ తరగతి వర్గాలకు నాణ్యమైన వైద్యసేవల్ని ఉచితంగా అందించడాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్ తమకు దక్కిన వరంగా భావిస్తోందన్నారు. కూటమిప్రభుత్వం త్వరలోనే సంజీవని పేరిట రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేలా వినూత్న ఆరోగ్యపథకం ప్రారంభించనుందన్నారు. రూ.20 లక్షల విలువైన వైద్యసేవల్ని ఉచితంగా పొందే అవకాశం కల్పిస్తోందన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ శ్రవణ్ సంస్థ సహకారంతో స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన 39 వ వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి ఆదివారం ప్రారంభించారు. చెవిటి, మూగ సమస్యలతో బాధపడేవారికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన పరికరా లను కూడా ఉచితంగా అందించే సువర్ణావకాశాన్ని వినికిడి సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### త్వరలోనే క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరం ..
### రూ.5,200 విలువైన వ్యాక్సిన్ అందించనున్నాం

వినికిడి రహిత చిలకలూరిపేట నియోజకవర్గమే లక్ష్యంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరోజు నిర్వహించిన వైద్య శిబిరంలో 3000 మంది రిజిస్టర్ చేయించుకున్నారని, ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన శిబిరాల్లో ఎక్కడాలేని విధంగా అధికసంఖ్యలో వినికిడి సమస్యలతో బాధపడేవారు కార్యక్రమానికి వచ్చారన్నారు.

శిబిరానికి వచ్చినవారికి రూ.1000 నుంచి రూ.20,000 విలువగల వినికిడి యంత్రాల్ని ఉచితంగానే అందచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యంగా చిన్నారులకు రూ.20వేల కంటే ఎక్కువ విలువైన పరికరాలు అవసరమైతే. సీఎం.ఆర్.ఎఫ్ ద్వారా అందించే వెసులుబాటు కల్పించామన్నారు. ఈ నెలలోనే త్వరలో క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టనున్నట్టు చెప్పిన ప్రత్తిపాటి.. రూ.5,200 విలువైన వ్యాక్సిన్ ను క్యాన్సర్ బాధితులకు అందచేస్తామన్నారు. ఈ క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్, ఇన్నర్ వేర్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు.

### 17 నెలల్లో రూ.12 కోట్లకు పైగా సీఎం.ఆర్.ఎఫ్ సాయం అందించాం

ఎన్టీఆర్ వైద్య సేవ కింద అందించే వైద్యసేవలు కాకుండానే ఈ 17 నెలల్లో నియోజకవర్గ వ్యాప్తంగా రూ.12 కోట్లకు పైగా సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) సాయం లబ్ధిదారులకు అందించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఇకపై ప్రతినెలా నియోజకవర్గంలో ఎక్కడో ఒకచోట ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని, అలానే ప్రతి 2 నెలలకోసారి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణ వైద్య సేవల నిమిత్తం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగ పూర్ణచంద్రరావు నిర్వాహకులు రామాంజనేయులు, కంచర్ల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, షేక్ మస్తాన్ వలి, ముల్లా కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు , మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక ముఖ్య అతిథిగా ఏచూరి శివ

**చిలకలూరిపేట డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్ నందు గల కెమిస్ట్రీ అండ్ డ్రగ్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ( ఏపీయూడబ్ల్యూజే) అనుబంధిత ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ ( ఏపీ ఈ ఎం జె ఏ)నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. ఈ కమిటీ ఎన్నికకు ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**నూతన కమిటీ**

నూతనంగా ఎన్నికైన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా 10టీవీ శ్రీకాంత్, అధ్యక్షులుగా ఉప్పాల సుభాని ( ఎన్టీవీ), ప్రధాన కార్యదర్శిగా ఎస్.డి. సిద్ధిక్ ( ఏబీఎన్) ఎన్నుకోగా వారిని ఏచూరి శివ, రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ వలి లు అభినందించారు.

**కమిటీ ఏర్పాటుకు సహకరించిన మిత్రులకు ధన్యవాదాలు**

ఈ కమిటీ ఏర్పాటుకు సహకరించిన సీనియర్ పాత్రికేయులు ఆంజనేయులు (ఐన్యూస్),రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, ఏపీడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్, సెక్రెటరీ షేక్ దరియావలిలను ఈ సందర్భంగా అభినందించరు.

నూతన కమిటీకి రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ పలు సూచనలు చేసినూతన కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ, ఇంకా సభ్యులు ఎవరైనా బయట ఉంటే వారిని కూడా కలుపుకొని ఒకటిగా ముందుకు వెళ్లాలని సూచించారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, సీనియర్ల సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే జిల్లా నాయకత్వానికి గానీ, రాష్ట్ర నాయకత్వానికి గానీ తెలియజేయాలని కోరారు. అలాగే, కమిటీ రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం ఇచ్చే పిలుపులకు అనుకూలంగా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు.



**ఏచూరి శివకు ఘన సన్మానం**

అనంతరం, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా ఎన్నికై తొలిసారి చిలకలూరిపేటకు వచ్చిన సందర్భంగా ఏచూరి శివను ప్రింట్ మీడియా సభ్యులు, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు కలిసి శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.సన్మానం అనంతరం సభ్యులందరూ కలిసి ఏర్పాటుచేసిన ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత చిలకలూరిపేటకి రావడం, ఆయన ఆధ్వర్యంలో ఈ కమిటీని వేయడం, ఆయన్ని ఘనంగా సన్మానించడం చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఎలక్ట్రానిక్ మీడియా మిగతా సభ్యులను కూడా కలుపుకొని ప్రయాణం చేసే విధంగా చేయాలని నూతన కమిటీకి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షి టివి రిపోర్టర్ షేక్ కరీముల్లా ( ఎస్ కె)బిగ్ టీవీ రిపోర్టర్ కళ్యాణ్, రాజ్ టీవీ రిపోర్టర్ గూడూరి సుబ్బు, భారత్ టూడే రిపోర్టర్ శివ,సిటీ 24 /7 రవి, మేఘ 9 టివి రిపోర్టర్ వీరు,ఎపియు డబ్ల్యూ జె పల్నాడు జిల్లా సభ్యులు ప్రసాద్,దీవి దాసు,కోచర్ల చందు, ఎన్.శ్రీకాంత్, మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యలు పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరు




- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్న కుమార్
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఏ ఎం సంస్థల అధినేత మేదరమెట్ల రామ శేషగిరిరావు

**నరసరావుపేట డిసెంబర్ 07 (లక్ష్యం న్యూస్)::**

విద్యా రంగ సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరు సాగిస్తుందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్న కుమార్ అన్నారు. నరసరావుపేట పట్టణంలో ఆదివారం కామ్రేడ్ పెంచలయ్య నగర్ యుటిఎఫ్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జనరల్ బాడీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు టి.అమూల్య అధ్యక్షతన జరిగింది. వహిం. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఈ నెల 12 నుండి 14 వ తేదీ వరకు మూడు రోజుల పాటు తిరుపతిలో జరగనున్న ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నలుమూలల నుండి 500 మంది ఎంపిక చేయబడిన ప్రతినిధులు పాల్గొని రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై, రాష్ట్ర విద్యారంగా అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ సాధనకు పోరాడేందుకు సంఘాన్ని మరింత బలోపేతం చేసుకోవాలన్నారు. ఎంఏఎం విద్యా సంస్థల చైర్మన్ ఎం శేషగిరిరావు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, ధైర్యం, ప్రశ్నించే తత్వం అలవడుతాయన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులలో ఒత్తిడి పెరిగి అసమానతల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఎస్ఎఫ్ఐ ఆటల పోటీలు, సేవా కార్యక్రమాలు, ఫ్రీ కోచింగ్ సెంటర్లు నిర్వహించాలన్నారు. విద్యార్థుల సమస్యల కోసం ఎస్ఎఫ్ఐ ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించిందని అన్నారు.

పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ గుంటూరు విజయకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కోట సాయి కుమార్ మాట్లాడుతూ విద్య ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగు నింపుతుందన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో సమస్యలు పరిష్కరించి మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. గిరిజన విద్యార్థుల మరణాలు రోజురోజుకీ పెరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గిరిజన విద్యార్థులకు సమస్యలు పరిష్కరించేందుకు ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేసి మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఇ.ఆంజనేయరాజు, జిల్లా గర్ల్స్ కన్వీనర్ నవిత, జిల్లా కమిటీ సభ్యులు రోహిత్, ఆనంద్, మస్తాన్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోకిలాంబకు ఎమ్మెల్యే పరామర్శ

**ఘంటసాల: డిసెంబర్ 7 లక్ష్యం న్యూస్**

గీతా మాతగా పేరు పొందిన ప్రముఖ సంఘ సేవకురాలు గుత్తికొండ కోకిలాంబను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. ఆదివారం ఘంటసాల మండలం చిన్నకళ్లేపల్లిలో కోకిలాంబ స్వగృహంలో ఆమెను ఎమ్మెల్యే పరామర్శించారు. వయోభారంతో ఇంటికి పరిమితమైన కోకిలాంబ ఆరోగ్యం కుదుటపడాలని ఆకాంక్షించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.





# విద్యా రంగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి



- యుటిఎఫ్ నరసరావుపేట ప్రాంతీయ శాఖల మండల మహా సభలో పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. మోహనరావు
- సర్వీసులో ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని డిమాండ్

**నరసరావుపేట డిసెంబర్ 07 (లక్ష్యం న్యూస్):**

ఇన్ సర్వీసు ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించి దీనిపై పార్లమెంట్ లో చట్ట సవరణ చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. మోహనరావు డిమాండ్ చేశారు. ఆదివారం నరసరావుపేటలో యుటిఎఫ్ నరసరావుపేట ప్రాంతీయ శాఖల మండల మహాసభకు జిల్లా సహాధ్యక్షురాలు ఏ. బాగేశ్వరి అధ్యక్షతన జరిగింది. మోహనరావు మాట్లాడుతూ బోధనేతర పనులు రద్దు చేసి అసెస్మెంట్ బుక్ విధానాన్ని పునఃసమీక్ష చేసి రద్దు చేయాలన్నారు.ఎస్ఎస్.సి 100 రోజుల ప్రణాళికలో ప్రభుత్వ సెలవు దినాలను మినహాయించాలని గత ఏడాది పని చేసిన కాలానికి సిసిఎల్ మంజూరు చేయాలన్నారు.ఉద్యోగులు ఉపాధ్యాయులకు రావాల్సిన రూ 25 వేల కోట్ల బకాయిలు చెల్లించాలన్నారు. ఆయా సమస్యలు పరిష్కారానికి యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. యుటిఎఫ్ నరసరావుపేట ప్రాంతీయ శాఖలైన నరసరావుపేట పట్టణం, మండలం,నకరికల్లు, రొంపిచర్ల మండలాల నూతన కౌన్సిల్ సభ్యుల ఎన్నికలు జరిగాయి.ఎన్నికల పరిశీలకులుగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సుందరరావు, పల్నాడు జిల్లా కోశాధికారి ఎం.రవి బాబు తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ నరసరావుపేట నూతన గౌరవాధ్యక్షులుగా జి వెంకటేశ్వరరావు, అధ్యక్షులుగా మస్తాన్ షరీఫ్, సహాధ్యక్షులుగా వి.మోహన సుబ్బరాయ శర్మ, కె.శివ పార్వతి, ప్రధాన కార్యదర్శిగా డి.కోటేశ్వరరావు, కోశాధికారిగా డి. శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.

# మాదిగల అభ్యున్నతి ప్రతి మాదిగ ఉద్యోగి బాధ్యత చేపట్టాలి

**కదిరి ,డిసెంబర్ ,7 ,(లక్ష్యం న్యూస్):**

మాదిగల అభ్యున్నతి%లొ% ప్రతి మాదిగ ఉద్యోగి బాధ్యతమాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షులుచిలుమూరు శ్రీనివాసులు ఆదివారం,మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో అతిథి గృహం నందు అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు చిలుమూరి శ్రీనివాసులు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూమాదిగ జాతి సమగ్ర అభ్యున్నతి సాధించాలంటే ప్రతి మాదిగ ఉద్యోగి తన వంతు బాధ్యతగా ముందుకు రావాలి. మన సామాజిక, విద్యా, ఆర్థిక స్థాయిని పెంచే కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాకుండా, యువతకు మార్గదర్శకత్వం, విద్యార్థులకు ప్రోత్సాహం, పేద కుటుంబాలకు సహకారం వంటి చర్యలు మాదిగ సమాజాన్ని మరింత బలపరుస్తాయి.ప్రస్తుత కాలంలో అవకాశాలు విస్తరించినా, వాటిని సమాజం మొత్తం చేరుకునేలా చేసే బాధ్యత మనందరిది. ఉద్యోగాల్లో ఉన్న ప్రతీ మాదిగ సహోదరుడు తన పరిజ్ఞానం, అనుభవం, సామాజిక సేవా స్ఫూర్తి ద్వారా సమాజానికి తోడ్పడితే మన అభ్యున్నతి వేగవంతమవుతుంది.మాదిగ జాతి సశక్తీకరణ కోసం ఏకతా భావంతో, బాధ్యతతో, మానవతా దృక్పథంతో ముందుకు సాగాలని అన్ని మాదిగ ఉద్యోగులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగస్తులు ఆనంద్ నాగేంద్ర నాథ్ శ్రీనివాసులు పెద్దన్న చిన్నప్పయ్య నాగప్ప రామకృష్ణ పుల్లన్న తదితరులు పాల్గొన్నారు ఓబులేసు ఆదినారాయణ నాగభూషణం బురుజు ఆంజనేయులు శివనాథ్ శ్రీనాథ్ బాలాజీ రామచంద్ర వేమనారాయణ సూరి విద్యార్థి నాయకులు రాజు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీలో చేరిన జరిపిటి జయరాజు



**కదిరి ,డిసెంబర్ ,7 ,(లక్ష్యం న్యూస్):**

కదిరి కుమ్మరవాండ్లపల్లి పంచాయతీలో ఉండే జరిపిటి జయరాజు వారి అనుచరులు దాదాపుగా 50 మంది సభ్యులతో కలసి కదిరి బిజెపి మాజీ శాసనసభ్యులు ,%మీ% పార్థసారథి గారి సమక్షంలో పార్టీలోకి చేరడం జరిగింది, వారి అందరికీ కూడా భారతీయ జనతా పార్టీ కండువా వేసి పార్టీలోకి స్వాగతించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్,కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు కేశవరెడ్డి పట్టణ అధ్యక్షుడు పీట్ల రామకృష్ణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ సమీవుల్లా, బిజెపి నాయకురాలు కృష్ణవేణమ్మ, బిజెపి నాయకులు అశోక్, బుడగల హరీష్,వెంకటేష్, శీను నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇజితిమ ఏర్పాట్లను పరిశీలించినక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్





**కదిరి ,డిసెంబర్, 7, (లక్ష్యం న్యూస్):**

కదిరి పట్టణంలో కొత్త బైపాస్ రోడ్డు నందు అనంతపురం, హిందూపురం జిల్లాల ఇజితిమ ఈ నెల 27,28 వ తేదీన జరుగుతున్న సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలసి ఇజితిమ నిర్వహించే మైదానాన్ని,అక్కడి వసతులను పరిశీలించి అనంతరం ఇజితిమ నిర్వాహకుల మత పెద్దలతో మాట్లాడి ఇజితిమ విజవంతంగా జరుపుకునేందుకు కావలసిన ఏర్పాట్లను ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఇంకా ఏమైనా అవసరాలు.చేయవలసిన పనులు ఏమైనా ఉంటే తెలియజేస్తే అన్ని విధాలుగా పనులు పూర్తి చేసే బాధ్యత నా పై ఉందని తెలియజేసిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మరియు వారితో పాటు ఇజితిమ నిర్వాహకులు,మతపెద్దలు, రెవెన్యూ అధికారులు,మున్సిపల్ కమిషనర్,డిఎస్పీ,టౌన్ సీఐ,రూరల్ సీఐ,విద్యుత్ శాఖ వారు, తదితరులు అధికారులు,పెద్దఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం ఎరువులు



మురపాలా.రామారావు అగ్రికల్చరల్ ఆఫీసర్ (రిటడ్.), ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్, శ్రీకాకుళం, ప్రిన్సిపాల్, (రిటడ్.) రీజినల్ హార్టికల్చర్ ట్రైనింగ్ సెంటర్, శ్రీకాకుళం.

టెక్కలి డిసెంబర్ 7 **(లక్ష్యం న్యూస్):**

మొట్టమొదట మన వ్యవసాయం సేంద్రియ ఎరువులు, సేంద్రియ పురుగు మందులతో ప్రారంభమై చాలాకాలం కొనసాగింది.. తర్వాత కాలంలో అధిక దిగుబడులు సాధించుట కొరకై రసాయన ఎరువులు కనుగొనుబడ్డాయి. సేంద్రియ ఎరువులు వాడుతూ టానిక్ లాగా రసాయన ఎరువులు వాడమని శాస్త్రజ్ఞులు సూచించారు.. కానీ మన అన్నదాతలు సేంద్రియ ఎరువులకు స్వస్తి పలికి పూర్తిగా రసాయన ఎరువులు వాడడం వలన పురుగులు తెగుళు బెడద ఎక్కువైపోయి నందున మరలా పురుగులు, తెగులు నివారణ కోసం రసాయన పురుగు మందులను కనుక్కోవడం జరిగింది.. ఈ రసాయన ఎరువు లు పురుగు మందుల వలన మనకి ఎన్నో అనర్థాలు కలుగుతున్నాయని మనం ఇంతకుముందే చర్చించుకున్నాం.. ఇప్పుడు ప్రపంచం మొత్తం సేంద్రియ వ్యవసాయమే శరణ్యమని కోడై కూస్తుంది. అంటే పూర్వం వలె సేంద్రియ వ్యవసాయం చేయవలసి ఉన్నది కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అసాధ్యంగా భావిస్తున్నారు. ఎందుచేతనంటే పూర్వం వలె పశు సంపద లేదు పనిచేసే పని వారు( లేబర్ )కొరత కూడా ఉంది .ఈ పరిస్థితులను అధిగమించి మెల్లమెల్లగా సేంద్రియ వ్యవసాయం వైపు మరలడానికి కొన్ని మెలకువలను తెలుసుకుందాం. కొన్ని రకాల సేంద్రియ ఎరువులు పశువులు గెత్తం, పశువుల మందలు, చెరువు మన్ను, పచ్చి రొట్టె ఎరువులు, పచ్చి ఆకుల ఎరువు, కంపోస్ట్, వేప పిండి,శనగపిండి, ఆముదపు పిండి మొదలైనవి వర్మి కంపోస్ట్, కోడి పెంట, పౌల్ట్రీ గెత్తం, మానవ మలం .

1. పశువుల గెత్తం:- గతంలో రైతులు పాలిచ్చే పశువులను దుక్కి ఎద్దులను పెంచేవారు. వారి పొలంలో ఒక మూల గోతిని తవ్వి ఆ గోతిలో ఈ పశువుల పేడను, పొలంలోని చెత్తాచెదారాన్ని వేసి కుళ్ళిన తర్వాత పొలంలో వేసి కలియ దున్నేవారు. ఇప్పుడు కూడా రైతులు అవకాశం మేరకు గెత్తం తయారు చేసుకుంటున్నారు.
2. పశువుల మందలు:- గొర్రెలు మేకలు పశువులను పొలంలో ఉంచినట్లయితే వాటి మలమూత్రాల వలన భూమి సారవంతమై అధిక దిగుబడులు వస్తాయి.
3. చెరువు మన్ను:- చుట్టుపక్కల పొలాల్లో ఉన్న నీరు వర్షాలకు చెరువుల్లోకి వచ్చి చేరుతుంది. ఆ నీటితో పాటు భూసారం కూడా వచ్చి చెరువు అడుగు భాగాన చేరుతుంది. చెరువు ఎండిన తరువాత ఆ చెరువులోని మట్టిని పొలంలో వేసినట్లయితే భూమి సారవంతం అవుతుంది.
4. పచ్చిరొట్ట ఎరువులు:- జీలుగు, కట్టె జనుము ,పిల్లి పెసర మొదలగు పంటలను వేసి పూత సమయంలో భూమిలో కలియ దున్నినట్లయితే భూమి సారవంతం అవ్వడమే కాకుండా భూమి ఉలకనగా మారడం భూమిలో మనకు మేలు చేసే వాన పాములు సూక్ష్మజీవులు సంఖ్య పెరిగి నాణ్యమైన అధిక దిగుబడులు వచ్చును.
5. పచ్చి ఆకుల ఎరువు:- వెంపలి ,అవిసె, కానుగ మొదలగు ఆకులను గోతిలో వేసి కుళ్లబెట్టి పొలంలో వేసి కలియ దున్నాలి.
6. కంపోస్ట్:ః కంపోస్ట్ తయారు చేయడానికి ముందుగా ఒక గొయ్యి తవ్వాలి. ఆ గోతిలో పేడ ,చెత్త చెదారం వేసి గోతిని నింపి గొయ్యి పరిమాణాన్ని బట్టి సూపర్ ఫాస్పేట్ వేసి గొయ్యిని మట్టితో కప్పి ఉంచినట్లు అయిన తొందరగా మంచి ఎరువు తయారవుతుంది.
7. వేప పిండి, శనగపిండి, ఆముదపు పిండిః వీటిలో పోషకాలు అధికంగా ఉంటాయి .కనుక వీటిని పొలంలో వేసి కలియ దున్నాలి.
8. వర్మీ కంపోస్ట్:- దీనిలో కూడా చాలా ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఈ వాన పాముల తయారు చేసు కొనుటకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ ఎరువు తయారీ విధానం గురించి తర్వాత చర్చించుకుందాం.
9. కోడిపెంట:ః ఇది మనకు కోళ్ల ఫారం నుంచి లభిస్తుంది. దీనిలో చాలా ఎక్కువ పోషకాలు ఉంటాయి.
10. మానవ మలం:- పెద్దపెద్ద నగరాల్లో సెప్టిక్ ట్యాంకుల నుంచి మలం సేకరించి ఫ్యాక్టరీలలో డ్రై చేసి దుర్వాసన రాకుండా కెమికల్స్ కలిపి సేంద్రియ ఎరువుగా సరఫరా చేస్తున్నారు

# .తిలార్లో అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో శ్రీ భారతి భక్తి స్వర కళాంజలి అలాపన



**టెక్కలి డిసెంబర్ 7(లక్ష్యం న్యూస్):**

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాలి మండలం తిలారి గ్రామంలో కార్తీక మాసంలో 41 రోజులు అయ్యప్పమాల కటోర దీక్ష చేసి నియమనిష్టలతో భక్తి శ్రద్ధలతో ఎంతటి కష్టమైనా అయ్యప్ప స్వామిని తలుచుకుంటూ ఇష్టముగా దీక్ష పూర్తి చేసుకుని చివరి రోజున స్వగ్రామమైన తిలారులో తర్రా.జనార్ధన గురు స్వామి సన్నిధానంలో ఆదివారం ఇరుముళ్ళు జరిగినవి, ఆ సందర్భముగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా భక్తులకు ఏర్పాటు చేశారు అంతేకాకుండా వచ్చిన భక్తులకు మరియు అయ్యప్ప స్వాములు కు వినోదముగా శ్రీ భారతి భక్తి స్వర కళాంజలి ఆర్కెస్ట్రా ను ఏర్పాటు చేశారు, సుమారు 3,000 మంది భక్తులు ఈ అన్న ప్రసాద స్వీకరించి కార్యక్రమాన్ని చూసి ఆనందించి అభినందించారు, అంతేకాకుండా కార్యక్రమంలో పాల్గొన్న అల్లు.కేశవరావు, జోగా అప్పలరాజు, శ్రీమతి వెంకటలక్ష్మి, చిరంజీవి రూపాంబిక, కీబోర్డ్ ప్లేయర్ తారక్, తబలా రాజేష్ లకు అయ్యప్ప స్వాములు సమక్షంలో సన్మానం జరిగినది, ప్రతి సంవత్సరము మాకు అవకాశం కల్పిస్తున్నందుకు అయ్యప్ప భక్తులందరికీ గ్రూపు ఆర్గనైజర్ అల్లు.కేశవరావు ధన్యవాదాలు తెలియజేశారు,

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO